## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:213 | ఆదివారం మార్చి 01, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## సామర్లకోట బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. 21 మంది మృతి

సామర్లకోట గ్రామీణం: కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది.



2లో

### వేట్లపాలెంలో పేలుడు.. మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన ప్రధాని



సామర్లకోట: కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

2లో

### వేట్లపాలెంలో పేలుడు.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




విజయనగరం: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా కేంద్రంలో సంభవించిన పేలుడు ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. పేలుడు ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు.

2లో

## వేట్లపాలెం పేలుడు ఘటన.. పరారీలో యజమాని

సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై ఆర్డీవో మల్లిబాబు స్పందించారు.

2లో

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్ల క్లియర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



మిగతాది 2లో

### జనసేన కార్యాలయంలో ఘటన.. భద్రతాసిబ్బందిపై చర్యలు



అమరావతి: మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలోకి ఓ వ్యక్తి చొరబడి కార్లు ధ్వంసం చేసిన ఘటనలో అధికారులు చర్యలు చేపట్టారు. భద్రతా విభాగం నుంచి ఐదుగురిని మాతృశాఖకు పంపారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.పెంటారావుతోపాటు నలుగురు కానిస్టేబుళ్లను మాతృవిభాగంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఖాజూరుకు చెందిన నారద నీలాద్రి (39) జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడి కార్లు ధ్వంసం చేయడం కలకలం రేపింది. భద్రత సిబ్బందిని నెట్టేసి, డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లోని రెండు వాహనాలను ధ్వంసం చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న మంగళగిరి పోలీసులు కేసు

### మక్కా యాత్రలో బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్: మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు.

2లో..

### మూడుసార్లు అసలైన గోల్డ్ ఇచ్చి.. నాలుగోసారి నకిలీ బంగారంతో మోసం



2లో

### రూ.5,456 కోట్ల వార్షిక బడ్జెట్‌కు తితిదే ధర్మకర్తల మండలి ఆమోదం



తిరుమల: తిరుపతిలోని వకుళమాత ఆలయంలో గోవింద అక్షరమాల కార్యక్రమాన్ని ప్రారంభించాలని తితిదే నిర్ణయించింది. ఒంటిమిట్టలో 108 అడుగుల ఎత్తయిన జాంబవంతుడి విగ్రహ ఏర్పాటుకు రూ.20.17 కోట్లతో పనులు చేపట్టేందుకు తితిదే ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.5,456 కోట్ల తితిదే వార్షిక బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌తోపాటు పలు కీలక అంశాలపై బోర్డు చర్చించింది. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ఒంటిమిట్ట కోదండరామ కల్యాణానికి వచ్చే భక్తులకు ఉచిత లడ్డూ పంపిణీని బోర్డు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రహదారి, డ్రెయిన్ల అభివృద్ధికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

2లో

### మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ పట్టణం: వికారాబాద్ పట్టణంలోని టౌన్ గంగారం సాయి బాబా కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, దారూర్ సీఐ కార్యాలయానికి అటాచ్‌గా పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ దివ్య (28) తన నివాసంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఎవరైనా వేధించారా..?అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు



సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు..

ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి

నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు..ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

## విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం

### రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల

### టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు

### రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం

### టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

టీటీడీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బ్జడెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు చేశారు.. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌళిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం ఇచ్చింది.భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం 'శ్రీవారి ముడుపు పత్రం పథకం' ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణెలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల

## వేట్లపాలెం పేలుడు ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం: చంద్రబాబు



సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పేలుడు పదార్థాల వద్ద జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్వాహకులు విఫలమయ్యారన్నారు. ఈ తరహా ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధ్యులైన వ్యక్తుల ఆస్తులు కూడా జప్తు చేసి బాధిత కుటుంబాలకు సాయం చేస్తామన్నారు. కొందరు వ్యక్తులు పదేళ్లుగా ఇక్కడ పని చేస్తున్నారని చెప్పారు. అనుమతి లేకుండా బాణసంచా తయారు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మక్కా యాత్రలో బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ చేసిన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

## పశ్చిమాసియా ఘర్షణలు.. వెనక్కి తిరిగొచ్చిన ఎయిరిండియా విమానం





దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంది. ఇజ్రాయెల్, ఇరాన్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. దీంతో దిల్లీ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ బయలుదేరిన ఎయిరిండియా విమానం వెనక్కి తిరిగివచ్చింది. పశ్చిమాసియాకు వెళ్లే విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. మరో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కూడా పశ్చిమాసియా దేశాలకు విమానాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమకు ముఖ్యమని పేర్కొంది. నిరంతరం పరిస్థితులు మారుతుండడంతో ప్రయాణికులకు కావాల్సిన సర్దుబాట్లు చేయడానికి తమ సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించింది.

పశ్చిమాసియాలో అస్థిరమైన పరిస్థితుల మధ్య ఆయా దేశాలకు వెళ్లే అంతర్జాతీయ విమానాలకు అంతరాయాలు ఎదురయ్యే అవకాశం ఉందని దిల్లీ విమానాశ్రయం ప్రయాణికులకు హెచ్చరిక జారీ చేసింది. మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్‌లకు వెళ్లాల్సిన తమ విమానాలను రద్దు చేస్తున్నట్లు అనేక విమానయాన సంస్థలు వెల్లడించాయి. ఈ మేరకు జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ ఇతర దేశాలకు చెందిన విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి.

## పెరిగిన మిర్చి ధరలతో రైతుల్లో ఆనందం

### గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగినట్లు వెల్లడి

మిర్చి రైతులకు మళ్లీ చాలాకాలం తరవాత మద్దతు ధరలను మించి ధరలు దక్కుతున్నాయి. ఆలస్యంగా అయినా ధరలు దక్కడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ చుట్టుపక్కల రైతులు మిర్చిని నాణ్యతతో పండిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో చపాట దేశీ మిర్చి ధరలు పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకున్నాయని రైతులు అన్నారు. ఈ-నామ్ విధానంలోని ఈ-వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్టంగా రూ.18,789, కనిష్టంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల



చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు

ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ - రూ.18,700, వండర్‌హాట్ - రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 - రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు.

## సామర్లకోట బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. 21 మంది మృతి

మొదటిపేజీ తరువాయి

పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 34మంది పనిచేస్తున్నారు. వీరిలో 21మంది మృతి చెందగా 13మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 9మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

**భారీ విస్ఫోటం**

పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**

ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పేలుడు ఘటనపై ఆరా తీశారు. అక్కడి పరిస్థితులను అధికారులు ఆయనకు వివరించారు. తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఘటనాస్థలికి వెళ్లాలని హోం మంత్రి అనితకు సూచించారు. ఈ మేరకు హోం మంత్రి అనిత అక్కడికి బయల్దేరారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ, కలెక్టర్ సంఘటన స్థలికి చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు.

**మృతులు వీళ్లే..**

మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

## వేట్లపాలెంలో పేలుడు.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

**వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచండి: పవన్ కల్యాణ్**

పేలుడు ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. " ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను. కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలంలో ఉంటూ పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షించారు. పేలుళ్లకు గల కారణాలపై విచారణ జరుగుతోంది. పరిసర గ్రామాలకు పొగ వ్యాపించిన క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పాను. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**మెరుగైన వైద్యం అందించండి: అనిత**

బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు.

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం -మంత్రి నారా లోకేశ్

**బాధితులకు అండగా ఉంటాం: మంత్రి నారాయణ**

పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## వేట్లపాలెం పేలుడు ఘటన.. పరారీలో యజమాని

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయని అందులో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని, పేలుడు ఘటన తర్వాత యజమాని పరారీలో ఉన్నాడని మీడియాకు వివరించారు.

మరోవైపు కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. పొలాల్లో 6 షెడ్లు వేసి బాణసంచా తయారుచేస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పేలుడుకు ముందు కొందరు కార్మికులు భోజనం కోసం బయటకు వెళ్లారు. దీంతో వారు ప్రాణాలు దక్కించుకున్నారు. పేలుడు శబ్దానికి వేట్లపాలెం గ్రామంలో ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి.

## మూడుసార్లు అసలైన గోల్డ్ ఇచ్చి.. నాలుగోసారి నకిలీ బంగారంతో మోసం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు బిస్కెట్లు ఇచ్చి అసలు బంగారు నగలను ఎత్తుకెళ్లిన ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో సుమారు కిలో బంగారు నగలను దుండగుడు అపహరించగా.. వాటి విలువ రూ.1.60 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. లక్ష్మీకావ్య అనే మహిళ బంజారాహిల్స్‌లో జ్యువెలరీ దుకాణం నిర్వహిస్తోంది. కొంతకాలం క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కాచిగూడకు చెందిన శ్రీనాథ్ రాఠీ అలియాస్ అంకిత్ ఆమెకు పరిచయమయ్యాడు. తాను ఓ ప్రముఖ వ్యక్తికి వ్యక్తిగత సహాయకుడిని(పీఏ) అని చెప్పి నమ్మించాడు. తమ వద్ద భారీగా బంగారు బిస్కెట్లు ఉన్నాయని, వాటికి సమానంగా బంగారు నగలు ఇవ్వాలని కోరాడు.

మొదట లక్ష్మీకావ్య అతని మాటలను పట్టించుకోకపోయినా.. పదేపదే సంప్రదించడంతో ఒప్పుకొంది. మూడు సార్లు నిజమైన గోల్డ్ బిస్కెట్లు ఇచ్చి నగలు తీసుకెళ్లడంతో అతడిపై నమ్మకం పెరిగింది. ఈ క్రమంలో ఈ నెల 25న కిలో బంగారు నగలను తీసుకున్న శ్రీనాథ్.. తాను బయటకు వెళ్తున్నానని చెప్పి తన సహాయకుడు కృష్ణ ద్వారా బంగారు బిస్కెట్లు పంపిస్తున్నానని తెలిపాడు. అదే రోజు బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్ వద్ద కృష్ణ బంగారు బిస్కెట్లు అందజేశాడు. బిస్కెట్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అనుమానం వచ్చిన లక్ష్మీకావ్య వాటిని పరీక్షించగా నకిలీవని తేలింది. శ్రీనాథ్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌గా ఉండటంతో మోసపోయినట్లు గ్రహించింది. కృష్ణను ప్రశ్నించగా, నాలుగు రోజుల క్రితమే తనను పనిలో పెట్టుకున్నాడని, సోమాజిగూడలోని ఓ హోటల్‌లో వసతి కల్పించాడని తెలిపాడు. దీంతో బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## నక్కలపల్లి సర్పంచ్ మంగళారం యాదయ్య ఆదేశాలమేరాకు డిప్యూటీ తహసిల్దార్ వినోద్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది

●నక్కలపల్లిలో 'నక్ష బాట' ఆక్రమణలపై డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

నక్కలపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28 చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ

అక్రమదారుల చెరలో ఉన్న నక్ష బాటను కాపాడి, దాని హద్దులను వెంటనే నిర్ణయించాలని కోరుతూ నక్కలపల్లి గ్రామ ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.నక్కలపల్లి గ్రామం నుండి హైతాబాద్‌కు వెళ్లే పురాతన నక్ష బాట సర్వే మ్యాప్ బాట అక్రమంగా ఆక్రమణలకు గురవుతోంది.సంబంధిత సర్వే నంబర్ల ద్వారా బాటను సర్వే చేయించి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయించాలి అన్నిఅధికారులకు వినతి పత్రాన్ని అందించారు స్వీకరించిన డిప్యూటీ



తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి,



తక్షణమే మండల సర్వేయర్‌ను రంగంలోకి దించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఉన్న నక్ష బాటలను ఆక్రమించడం చట్టవిరుద్ధం. సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చూస్తాం. అన్ని రెవెన్యూ అధికారులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు కాజా పాషా, భాను గౌడ్, గౌరీ శ్రీకాంత్, మంగళారం నవీన్, మంగళారం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 29 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవన ఉపాధి కల్పించిన కుట్టు మిషన్ పితామహుడు విలియమ్స్ హోవే సంస్మరణర్థం ఫిబ్రవరి 28 టైలర్స్ డే ను టైలర్స్ సోదరా సోదరీమణులు ఘనంగా నిర్వహించారు. పట్టణములోని గాంధీ పార్క్ వద్ద జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు బాజీ ఉల్లా అధ్యక్షతన జరిగిన టైలర్ సభ నందు మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని టైలర్స్ జెండా ఆవిష్కరించినారు. తదనంతరం బాజీ ఉల్లా పర్వతపు సతీష్ నాయకత్వం లో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. చైర్మన్ గారు మాట్లాడుతూ నిరుపేద టైలర్స్ కుటుంబాలను ఆదుకుంటామని ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు ఇప్పిస్తామని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి కోలా



ఉదయభాను నాగారపు పాండు టైలర్స్ యూనియన్ నాయకులు పర్వతపు సతీష్ డేవిడ్ ఎం శ్రీరాములు సైదులు శ్రీనివాసరావు జానీ కోటేశ్వరరావు పీవీ రామారావు రామకృష్ణ సోములు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## చిల్కూరు బాలాజీ ప్రధాన అర్చకులు డా. సౌందర్య రాజన్ కన్నుమూత: విశ్వకర్మ సంఘం సంతాపం

మొయినాబాద్ (చిల్కూరు),

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28: చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ

ప్రముఖ పుణ్యక్షేత్రం చిల్కూరు బాలాజీ దేవస్థాన మాజీ ప్రధాన అర్చకులు, ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ఎం.వి. సౌందర్య రాజన్ (90) గారు శుక్రవారం (ఫిబ్రవరి 27) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చిల్కూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల విశ్వకర్మ సంఘం సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని, అపారమైన దుఃఖాన్ని వ్యక్తం చేశారు.విశ్వకర్మ సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తమ బాధాతప్త హృదయంతో సౌందర్య రాజన్



గారికి సంతాపం తెలియజేశారు. "ఆయన అకాల మరణం ఆధ్యాత్మిక లోకానికి తీరని లోటు. నిరాడంబరతకు, ధర్మ పరిరక్షణకు ఆయన నిలువుటద్దం. చిల్కూరు దేవస్థానాన్ని హుండీ లేని క్షేత్రంగా, సామాన్యులకు సమాన గౌరవం దక్కేలా ఆయన చేసిన కృషి మరువలేనిది" అని సభ్యులు కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.డాక్టర్ సౌందర్యారాజన్ కేవలం అర్చకులుగా నే కాకుండా, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, రిజిస్ట్రార్ గా ఉన్నత సేవలు అందించారు. దేవాలయాల స్వయంప్రతిపత్తి కోసం, విఐపి సంస్కృతికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది.ఆయన మృతికి గౌరవసూచకంగా చిల్కూరు బాలాజీ ఆలయాన్ని శుక్ర, శనివారాల్లో (ఫిబ్రవరి 27, 28) రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్లు ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకులు మరియు ఆయన కుమారుడు సి.ఎస్. రంగరాజన్ తెలిపారు.

## హైతాబాద్‌లో ఘనంగా 'ఆరోగ్య మిల్క్ షాప్' ప్రారంభోత్సవం





షాబాద్ హైతాబాద్ జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28:

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మిల్క్ షాప్ శనివారం ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసిన చంద్రశేఖర్ వైస్ చైర్మన్, గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ. హైతాబాద్ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఎం.డి. జంగీర్ పాషా, జనార్దన్ రెడ్డి , ప్రముఖ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొనారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన పాలు మరియు పాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక షాప్ల ఓనర్లు , వ్యాపారస్తులు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని షాప్ ఓనర్ కావలి ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న యం.ఎల్.ఏ పాయం వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఆవుల ధనలక్ష్మి – వెంకన్న కుమారుడు సంజయ్ కుమార్ అనిత ల పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. నిండా నూరేళ్ళు కలసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు



.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, సర్పంచ్ లు మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య లు మాదినేని రాంబాబు , లంకమల్ల కొండలరావు, తూము వీరరాఘవులు, కొండాబత్తుల ఉపేందర్, ఆవుల రవి నాయకులు కొడాలి వెంకటేశ్వరరావు, సోడే వెంకటేశ్వర్లు, రాగం మల్లయ్య, మానాది వెంకన్న, బచ్చు వెంకటరమణ, తెల్లం వీరభద్రం, బరాజు సంపత్, గొడ్ల నాగేశ్వర రావు, దారపు శ్రీను, లంకమల్ల రమేష్, వేముల విజయ్, కమ్మాల వెంకన్న, కమ్మాలపల్లి లింగయ్య, గుండ్రెడ్డి శ్రీనివాస రెడ్డి, చింతలపూడి రాజశేఖర్, జానపాటి నట శేఖర్, కమ్మని సత్యనారాయణ, కురం నరసింహ రావు, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో పేదలకు అండగా ఉంటాం: మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

హుజూర్నగర్ నూతన మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు హుజూర్నగర్ పెట్టి వండర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జాన్ సైదా జాన్ సైదా ఆధ్వర్యంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గారికి మరియు వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున గార్లకు యూనియన్ ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి హోం దత్తు లలిత కోశాధికారి ప్రియా ఆదంబి సంజీవ్ రాజేష్ తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది చైర్మన్ వైస్ చైర్మన్ గారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు ఇవ్వనున్న డబల్ బెడ్ రూమ్ తమకు చెందే విధంగా చేస్తామని అదేవిధంగా ప్రభుత్వ ఫలాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు.

ఇట్లు.

షేక్ జాన్ సైదా.





యూనియన్ అధ్యక్షులు.

హుజూర్నగర్

## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో నిర్మించబడిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహప్రవేశ పూజల్లో పాల్గొని లబ్ధిదారు ఎస్.కే. జబీనా కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. పేద కుటుంబాలకు గృహ నిర్మాణ పథకాల ద్వారా సొంత ఇంటి కల నెరవేరుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం ప్రతి పేద కుటుంబం సురక్షితమైన నివాసంలో



గౌరవప్రదంగా జీవించడమేనని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీటీ రామారావు , ఎంపీఓ వెంకటేశ్వర్లు , హౌసింగ్ ఏఈ సంతోష్, ఆర్.ఐ గోపి , అధ్యక్షులు పిరినాకి నవీన్ , సాంబాయిగూడెం సర్పంచ్ ఉషారాణి , ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్ , గుండగాని నాగేశ్వర రావు , తమ్మిశెట్టి సాంబ , సాధిని



సీతయ్య , సారెడ్డి పుల్లారెడ్డి , దేగల కృష్ణ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాసమల్ల నాగరాజు, మాస్ లైన్ మధుసూదన్ రెడ్డి , చిడేమ్ పగడయ్య , కురసం రాంబాబు , రాజేష్ , బాగం రవి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య

చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28 .

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో సాయి బాబా థియేటర్ వెనుక మరియు బీ.వి.ఆర్ గార్డెన్ వద్ద నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య .ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

జనసముద్రం న్యూస్.

అశ్వరావుపేట లో ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో యూనియన్ సభ్యులు నిర్వహించిన వేడుకల్లో శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై టైలర్లను అభినందించారు.ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నల్లబోతుల వరలక్ష్మి, ఊడ ఉమాదేవి ఇరువురికి తన సొంత నిధులతో రెండు కుట్టు మిషన్లు ఉచితంగా అందజేసి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు.



అదేవిధంగా మినుగుల సుశీల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించారు మెరుగైన వైద్యం అందేలా అన్ని విధాలుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎర్రంశెట్టి రంగనాథ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు జూపల్లి ప్రమోద్ సుంకపల్లి వీరభద్రరావు. మూడో వార్డు కౌన్సిలర్ చిన్నంశెట్టి శ్రీను. రెండో వార్డ్ కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్.వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ...

**●ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే పాయం కృషిని అభినందిస్తున్న ప్రజలు...**

**●గణనీయంగా లక్ష దాటుతున్న ఓపి సేవలు...**

**●ఎమ్మెల్యే పాయం కు కృతజ్ఞతలు తెలిపిన మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది...**





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని పినపాక నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో ఆసుపత్రి రూపురేఖలు మారి ప్రజలకు చక్కటి వైద్యం అందుతుందని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే పాయంను అభినందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ ను వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఒప్పించి అధిక మొత్తంలో నిధులు వెచ్చించి ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సిబ్బందిని ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే పాయం సక్సెస్ అయ్యారని పలువురు బహిరంగంగానే అభినందిస్తున్నారు. ఆనాడు ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకునేందుకు ప్రజలు భయపడే వారిని ప్రస్తుతం సంవత్సరానికి లక్ష ఓపి దాటుతోందంటే దాని వెనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,ఎమ్మెల్యే పాయం ఎంతో కృషి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, నిరంతరాయంగా సకల సౌకర్యాతో ప్రజలకు అందడంలో ఎమ్మెల్యే పాయం ఎంతో పట్టుదలతో, వైద్యులను నియమించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి కృషి చేశారని ప్రస్తుతం అన్ని రకాల ఓపి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ధైర్యంగా మణుగూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ అన్నారు. అన్ని రకాల వైద్య సేవలు చక్కగా ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి రావడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడం తగ్గిందని సూపర్డెంట్ సునీల్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు, వైద్య సహాయం, ల్యాబ్ టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గైనిక్ విభాగం అందుబాటులోకి రావడంతో గణనీయంగా 900 లకు పైగా ప్రసూతి కాన్పులు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రికి పెరుగుతున్న పేషంట్లను దృష్టిలో ఉంచుకొని రెండు స్పెషాలిటీ వార్డులను, నూతన మార్చురి విభాగాన్ని, ఎక్సరే థియేటర్ ను, ఆక్సిజన్ ప్లాంట్ పూర్తిస్థాయిలో పునరుద్ధరణ ,నూతన అంబులెన్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలం, వాటర్ లీకేజ్ బిల్డింగ్ ను రిపేరు చేయడం, రానున్న రెండు నెలల్లో పూర్తిస్థాయిలో రెగ్యులర్ వైద్యులను నియామకం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం స్పష్టమైన హామీ ఇచ్చారని మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 28, 2026:**
విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల, జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం క్రాస్ రోడ్డు నుండి మణుగూరు వరకు మారమ్మతులకు 50 లక్షలు కేటాయించిన ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక ధన్యవాదములు.

**●అభివృద్ధి ద్యేయం గా పనిచేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ...**

**● ఆర్ అండ్ బీ అధికారులతో పనులు పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్...**





**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వర్షాలకు గుంతలు పడిన విషయం తెలిసిందే ఈ మార్గంలో లారీలు ఇతర వాహనాల తో పినపాక తదితర ప్రాంతాలకు వివిధ పనుల నిమిత్తం ప్రయాణాలు చేస్తూ ఈ గుంతల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టిసారించి వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులకు వెంటనే రోడ్డు కు శాశ్వతంగా మరమ్మత్తు చేయాలని 50 లక్షలు రూపాయలు శంక్షన్ చేయించి వెంటనే మారమ్మతులు ప్రారంభించేలా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. దమ్మక్కపేట పంచాయితీ బిటిపిఎస్ దగ్గర మారమ్మత్తులు పనులు జరుగుతుండగా అధికారుల తో పర్యావెక్షించిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ మాట్లాడుతూ... ప్రజలకు,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తుల చేపిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మండల ప్రజల తరుపున సంతోషం వ్యక్తం చేస్తు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్సం రాంబాబు, సొసైటీ మాజీ డైరెక్టర్ గుండగని నాగేశ్వరావు,తమ్మీశెట్టి సాంబ, గుమ్మలా వెంకటేశ్వర్లు,పాయం ప్రవీణ్,పెదబోయినా ఈశ్వర్, చీడెం పగడయ్య,తంత్రపల్లి నవీన్,కేతినేని రాజేష్ బట్ట వినయ్, మాటూరి నవీన్,బట్ట శ్రీనివాస్, పుల్లయ్య, రాము, రాజేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని సత్కరించిన తెలంగాణ జాగృతి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి

**●మీడియా ఐక్యత అభినందనీయం సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు**



**హైదరాబాద్ జనసముద్రం న్యూస్:**
ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు. క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకొడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన, ఆంజనేయులు, జె .సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటిచూపే అత్యంత కీలకం --






**జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**
మహబూబాబాద్ జిల్లా లో
వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షించించుకోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, నిర్లక్ష్యపు మరియు ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనాలలో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.
ప్రత్యేకంగా లారీ డ్రైవర్లు మరియు ఎక్కువ దూరం వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తు వచ్చినప్పుడు వెంటనే వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపి కొంతసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపడం తీవ్రమైన ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.
అనంతరం జిల్లా ఎస్పీ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్,కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు, కరుణాకర్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది, డా. అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి.

**●పదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సై... సూర్యనారాయణను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...**



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ గారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరమల్లు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 28 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ మాట్లాడుతూ వీరమల్లు రంజిత్ రెడ్డి పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు, గొర్రె ఆదాం, పాక రమేష్, యువ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్, మంద సుమన్ గౌడ్ తదితరులు, మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశము



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
శనివారం రోజున మున్సిపల్ కార్యాలయములో సరిత వడ్లూరి, చైర్పర్సన్ గారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ గారి ఆధ్వర్యములో కౌన్సిల్ యొక్క సాధారణ సమావేశము నిర్వహించనైనది. ఇట్టి సమావేశములో పట్టణములో జరుగుచున్న రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయుటకు పబ్లిక్ హెల్త్ విభాగము కార్యనిర్వాహక ఇంజనీర్ గారితో త్వరలోనే సమీక్ష సమావేశము ఏర్పాటు చేయుటకు, పట్టణముయందు జరుగుచున్న అమృత్-2.0 పనులపై సంబందిత సూపర్వైజర్లతో పనుల పురోగతిపై సమీక్ష, పారిశుద్ధ్యం పనులు, మంచినీటి సరఫరా మరియు పన్ను వసూళ్లపై సమీక్షించినారు. పట్టణములోని జిల్లా పరిషత్ (బాలుర) పాఠశాల వెనుక గల టేలా దుకాణదారులు సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఇప్పటి వరకు ఉన్నటువంటి బకాయలను వెంటనే చెల్లించవలసినదిగా, చెల్లించిన యెడల తదుపరి సమావేశములో ఇట్టి విషయముపైన తగు నిర్ణయం తీసుకొనబడునని కౌన్సిల్ సభ్యులు తెలియపరచినారు. ఇట్టి సమావేశములో వైస్-చైర్పర్సన్ కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ మేనేజర్, టౌన్ప్లానింగ్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**

మహబూబాబాద్ జిల్లా పట్టణ పరిధిలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా గీతాంజలి స్కూల్స్ వారు నిర్వహించారు

విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు, సైన్స్‌పై తెలివైన ప్రసంగాలు చేశారు మరియు సరదాగా సైన్స్ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమం మన దైనందిన జీవితంలో సైన్స్‌కున్న ప్రాముఖ్యతను చాటి చెప్పారు సర్ సివి రామన్ యొక్క రామన్ ఎఫెక్ట్ మరియు సి.వి.రామన్ సైన్స్ పైన సాధించిన అద్భుతమైన విజయాలను వివరిస్తూ సైన్స్ యొక్క ప్రాముఖ్యత నిత్యజీవితంలో ఎలా ఉంటుందని నేర్చుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు భారతదేశానికి సంబంధించిన ఎంతోమంది



శాస్త్రవేత్తలు ఎన్నో రకాల విజయాలు సాధించారు వారి బాటలో మీరు నడుస్తూ ఎన్నో విజయాలు సాధించాలని పిల్లల్ని ఉద్దేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మమత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అలాగే మార్చి 2వ తేదీన ఫేమస్ మోటివేషనల్ స్పీకర్ సైకాలజిస్ట్ శ్రీ సంద్ర సుధీర్ కుమార్ గీతాంజలి పాఠశాల మహబూబాబాద్ విచ్చేస్తున్నారు అతని ప్రసంగాలతో ఎంతోమంది తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును పొందారు ఈ అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకొని తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గీతాంజలి స్కూల్ డైరెక్టర్ శ్రీ కోన కంచి రామకృష్ణ గారు కోరారు ఈనెల రెండవ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకూ మోటివేషనల్ స్పీకర్ ప్రసంగాలు కొనసాగుతాయి దీనికి సంబంధించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు విడివిడిగా మోటివేషన్ క్లాసులు నిర్వహించబడును ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియం చేసుకోగలరని కోరారు గీతాంజలి పాఠశాలలు మార్చి 2, 2026న మరో ప్రధాన ఈవెంట్‌ను నిర్వహిస్తున్నాయి. అందరూ ఆహ్వానితులే.

## సైన్స్ లేనిదే మానవ మనుగడ లేదు : "

**●మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి రమేష్ "**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**

మహబూబాబాద్ జిల్లా లో

అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని సైన్స్ లేనిదే మానవ మనుగడ కష్టమని



ఆధునిక కాలంలో మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని శాస్త్రీయ సాంకేతిక రంగంలో విద్యార్థులు ముందు భాగంలో ఉండాలని కరోనా లాంటి కష్ట కాలంలో కూడా సైన్స్ ఒకటే సమాజాన్ని కాపాడిందని మన భారతదేశం శాస్త్రీయ రంగంలో అభివృద్ధికి విద్యార్థుల యొక్క పాత్ర చాలా గొప్పదని అన్నారు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకొని లక్ష్యాలను దరి చేరాలని అన్నారు సి.వి రామన్ కృషి వల్ల నేడు సైన్సు అభివృద్ధి జరిగిందన్నారు సి.వి రామన్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి భారతదేశాన్ని శాస్త్రీయ రంగంలో ముందు ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ, రజితమాధవ్ కమ్మగాని,కృష్ణమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## జమ్మికుంట ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**●"రోబో" ను మించిన సైన్స్ పరికరాలను రూపొందించిన విద్యార్థులు**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 ఫిబ్రవరి**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షతన సివి రామన్ చిత్ర పటానికి పూలమాల అలంకరించి క్రొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి జమ్మికుంట మండల ఇన్చార్జి విద్యాశాఖ అధికారిని మంథని హేమలత మేడం ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసినటువంటి ఎగ్జిబిట్లను పరిశీలించి పిల్లల ప్రతిభా





సామర్థ్యాలను కొనియాడారు.ఆధునిక కంప్యూటర్ యుగంలో సైన్స్ ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. గాలి స్థలాన్ని ఆక్రమిస్తుంది, నీటి పీడనం ఎత్తు పై ఆధారపడి ఉంటుంది, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు హెచ్చరికలు, డ్రైవర్ లెస్ కారు వినియోగం, రైల్వే ప్రమాదాల నివారణకు ముందస్తు హెచ్చరికలు, వాటర్ ఫౌంటెన్, చర్య ప్రతి చర్య, ఆటోమేటిక్ డోర్ ఓపెన్, వాతావరణ హెచ్చరికలు, గుండె పనితీరు, మానవుని జీర్ణవ్యవస్థ, అయస్కాంతత్వం ప్రాముఖ్యతతదితర సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎం. సంతోష్ కుమార్, వి. స్రవంతి, ఎం. స్వామి వి.పద్మ, జి. శైలజ తదితరులతో పాటుగా ఉపాధ్యాయులు కె. రవీందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, యేసుమణి, కె. లక్ష్మి, యం. ప్రేమలత (పిడి) ఎం. సమ్మయ్య, యన్. ప్రభాకర్, కె. సంపత్, రాం. రాజయ్య తదిత తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## వినూత్నం.. విప్లవాత్మకం. గా మెదక్ జిల్లాను రోల్ మోడల్ గా నిలిపి..

**●రికార్డు సొంతం చేసుకునేలా**

**●పాలనపై రాహుల్ రాజ్**

**●తనదైన ముద్ర.. వేసుకునేలా**

**●బృహత్తర కార్యక్రమాలతో**

**●అద్భుత ఫలితాలు.. సాధించడం**

**●ఉద్యోగులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.**

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 28( జన సముద్రం న్యూస్ ):-**

కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో రెండు సంవత్సరాలగా మెదక్ కలెక్టర్ గా పనిచేసి బదిలీపై సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ గా హైదరాబాద్ వెళ్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్ వీడ్కోలు సమావేశం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అధికారులు వక్తలు రాహుల్ రాజ్ గారి సేవలను

కొనియాడుతూ అభినందనలు తెలిపారు.జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ రెవిన్యూ

శాఖతో సమన్వయం చేసుకుంటూప్రతి అంశంలో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. జిల్లా లో శాంతి భద్రతకు తన వంతు కృషిగా చేశారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పనిచేసిన కాలంలో జిల్లా అధికారులు సమన్వయం మరువలేనిదని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేందుకు



విశేష కృషి చేసినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం జిల్లా అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో. ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీఎస్ డివి శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు,అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సబ్ జైలు ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి:

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని షాకెల్లి శనివారం సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఖైదీలకు అందించే ఆహారం, తాగునీరు, వంటశాల మరియు బ్యారక్ లలోని పరిశుభ్రతను తనిఖీ చేసారు.విచారణ లో ఉన్న



ఖైదీలకు న్యాయ సహాయం అందుతుందా లేదా అని పరిశీలించారు.ప్రైవేట్ న్యాయవాదులను నియమించుకోలేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయవాదులను కేటాయిస్తరని తెలియచేశారు. జైల్ లో ఉన్నటువంటి లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ, బయ్యారం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా పరిశీలించారు,పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు,జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవత్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, శనివారం (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైజరయ్యారు,ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ, సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపర్డెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు,

ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి దిశగా నిరంతరం కృషి

**●గ్రామ సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట నరసింహులు**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 28( జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ లంబాడి దేవ్ సింగ్ ఉపసర్పంచ్ వెంకట నరసింహులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనులు విద్యుత్ సమస్యలు త్రాగునీటి సమస్యలు ఎన్నారై జిఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం10 లక్షల రూపాయలు మంజూరు అయినవని తెలిపారు. వారం రోజుల్లో మహిళా



సమైక్య భవనం నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం చేయగలమని అన్నారు. సమస్యలు పరిష్కరించడానికి మా పాలకవర్గం అన్ని విధాలుగా ప్రజల మధ్యలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్తామని పాలకవర్గం ముందర మరియు గ్రామ సభ ప్రజల ముందు చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి మౌనిక, జిపిఓ పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం..

**- గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం..**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 28( జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లాకొల్చరంమండలం వరిగుంతంగ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్ల గల్ల మోహన్ ఉప సర్పంచ్ బాంచ వీరేశంలు తెలిపారు. వరిగుంతం గ్రామంలో నీటి సమస్య గురించి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని ప్రతి నీటి కనెక్షన్ కు చెర్రాలు బిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాంచ వీరేశం మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల బెడద లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు .అన్ని వార్డులో దోమలు రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి...

**●జిల్లాఇంచార్జి ,కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి..**

**●మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 28( జన సముద్రం న్యూస్):-**



శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి నీ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాష్ట్రశీలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ, ప్రజాప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తన శక్తి వంచనతో అహర్నిశలు పనిచేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు.

## రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి,

**●మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 28, 2026:**

రాయితీ పై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాత్రికరణ ఆర్.కె.వి.వై. - ఎస్.ఎం.ఎ.ఎం. 2025- 26 సంవత్సరానికి గాను జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని, ఇందులో 3 డ్రోన్లు మంచిర్యాల డివిజన్, 3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్, 2 డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్, 2 భీమిని డివిజన్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ డ్రోన్లను 40 శాతం / 4 లక్షల రూపాయల రాయితీపై అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/ స్వయం సహాయక సంఘాలు/ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉద్యానవన, ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ క్యాటగిరి క్రింద డ్రోన్లు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని తెలిపారు.

# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో గోడకొండ్ల విద్యార్థిని ఘన విజయం

**చింతపల్లి ఫిబ్రవరి 28: జనసముద్రంన్యూస్ ప్రతినిధి**

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష--2026 ఫలితాల్లో చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామానికి చెందిన విద్యార్థిని సాన్వి సాగర్ విశేష ప్రతిభ కనబర్చింది. జాతీయ స్థాయిలో 1393వ ర్యాంక్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది.ప్రత్యేకంగా గణితంలో 150కి 150 పూర్తి మార్కులు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనం. చిన్న వయస్సులోనే కృషి, పట్టుదల, క్రమశిక్షణతో సాధన చేసి ఈ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం శాంతినికేతన్ హై స్కూల్లో ఆరో తరగతి



చదువుతున్న సాన్వి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతోంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బోడాసు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాన్విని ప్రత్యేకంగా అభినందించి, ఆమె సాధించిన ఫలితం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు సాన్వి విజయంపై హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయమనితెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని ఆశీర్వదించారు. మండల ప్రజలు సాన్వి ప్రతిభపై ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న ప్రతిభావంతుల విద్యార్థులను ప్రభుత్వం మరింత ప్రోత్సహించాలని కోరుతున్నారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఘనంగా వీడ్కోలు..

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు,ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.
- పూలమాలలు శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ గారితో పనిచేసిన కాలాన్ని గుర్తుకు చేసుకున్నారు.
- జిల్లా కలెక్టర్ విద్య వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు.
- విద్య వైద్యం ప్రధానోజెండాగా



**కలెక్టర్ రాహుల్ రాజ్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గడిచిపోయిందని పలువురు తెలిపారు.**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం ఫిబ్రవరి 28( జన సముద్రం న్యూస్):-**
ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు పొందాడని జిల్లా అధికారులు అన్నారు. పూర్వపు



కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని, ఇక్కడి నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళ్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ ను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు.
ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశంతో నిరుపేద యువతి కుటుంబానికి ఆర్థిక సాయం

**-ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్ ):**
చొప్పదండి పట్టణం ఆరో వార్డు గాంధీ నగర్ లోని జంగ సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలు మేరకు అనునిత్యం



ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి ఎమ్మెల్యే మాటను అమలు చేసే వ్యక్తి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ స్థానిక యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ...

- ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్యే పాయం కృషిని అభినందిస్తున్న ప్రజలు...
- గణనీయంగా లక్ష దాటుతున్న ఓపి సేవలు...
- ఎమ్మెల్యే పాయం కు కృతజ్ఞతలు తెలిపిన మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని పినపాక నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో ఆసుపత్రి రూపురేఖలు మారి ప్రజలకు చక్కటి వైద్యం అందుతుందని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే పాయంను అభినందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ ను వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహును ఒప్పించి అధిక మొత్తంలో నిధులు వెచ్చించి ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సిబ్బందిని ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే పాయం సక్సెస్ అయ్యారని పలువురు బహిరంగంగానే అభినందిస్తున్నారు. ఆనాడు ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యం




చేయించుకునేందుకు ప్రజలు భయపడే వారిని ప్రస్తుతం సంవత్సరానికి లక్ష ఓపి దాటుతోందంటే దాని వెనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,ఎమ్మెల్యే పాయం ఎంతో కృషి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.ఆసుపత్రిలో వైద్య సేవలు, నిరంతరాయంగా సకల సౌకర్యాతో ప్రజలకు అందడంలో ఎమ్మెల్యే పాయం ఎంతో పట్టుదలతో, వైద్యులను నియమించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి కృషి చేశారని ప్రస్తుతం అన్ని రకాల ఓపి సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ధైర్యంగా మణుగూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ అన్నారు. అన్ని రకాల వైద్య సేవలు చక్కగా ఏరియా ఆసుపత్రిలో అందుబాటులోకి రావడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడం తగ్గిందని సూపర్డెంట్ సునీల్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు, వైద్య సహాయం, ల్యాబ్ టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గైనిక్ విభాగం



అందుబాటులోకి రావడంతో గణనీయంగా 900 లకు పైగా ప్రసూతి కాన్పులు చేసినట్లు తెలిపారు.ఆసుపత్రికి పెరుగుతున్న పేషంట్లను దృష్టిలో ఉంచుకొని రెండు స్పెషాలిటీ వార్డులను, నూతన మార్చురి విభాగాన్ని, ఎక్సరే థియేటర్ ను, ఆక్సిజన్ ప్లాంట్ పూర్తిస్థాయిలో పునరుద్ధరణ ,నూతన అంబులెన్స్ ఏర్పాటు, పార్కింగ్ స్థలం, వాటర్ లీకేజ్ బిల్డింగ్ ను రిపేరు చేయడం, రానున్న రెండు నెలల్లో పూర్తిస్థాయిలో రెగ్యులర్ వైద్యులను నియామకం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం స్పష్టమైన హామీ ఇచ్చారని మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్ తెలిపారు.

# మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా జి. శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 28, 2026 :**
మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. శ్రీనివాసరావు శుక్రవారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి



పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

# సాంబయ్యపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలం సాంబయ్యపల్లి గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిడివో జిపివో ఇతర అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. పౌర హక్కుల గురించి చర్చించడం జరిగింది.



# మరమ్మతుకు నోచుకోని జమ్మికుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి



- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ స్పందించాలని పట్టణవాసులు వేడుకుంటున్నారు

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 ఫిబ్రవరి**
హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) ప్రమాదాలను పెంచి పోషిస్తుంది.
గత నెల రోజుల క్రితం జమ్మికుంట నుండి హుజురాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఢీకొనడంతో సుమారుగా 20 మంది ప్రయాణికులు తమ ప్రాణాలను కాపాడుకున్న విషయం విధితమే.
జమ్మికుంట మున్సిపల్ శాఖ కమిషనర్ (అధికారులు) సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా నేటి వరకు మరమ్మతుకు నోచుకోలేదని పట్టణవాసులు మొరపెట్టుకుంటున్నారు.



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

ఇటీవలనే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బాధ్యతలు స్వీకరించడం జరిగింది.
నూతనంగా బాధ్యతల్లో కి వచ్చిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్షణమే స్పందించి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) మరమ్మతు పనులు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్తలు, ఓటర్లు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.
మున్సిపల్ చైర్మన్ ఏ మేరకు స్పందిస్తారోనని జమ్మికుంట నగరవాసులు, మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు, యువకులు వేచి చూస్తున్నారు.

# గీతా విద్యాలయంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే మరియు ఫుడ్ ఫెస్టివల్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు మరియు వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని పాఠశాలకు వచ్చి వాటిని ఏ విధంగా తయారు చేశారో వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగారావు గారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని



తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇన్నోవేషన్ ఛాంపియన్ అవార్డు గెలుచుకున్న గురుకుల సైనిక విద్యార్థులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల క్యాడేట్స్ మినీ శిల్పారామం ఉప్పల్, హైదరాబాద్ లో జరిగిన 5వ రోబోటిక్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర స్థాయి పార్టీసిపేషన్ లో ఆర్.సామ్రాట్, బి.హేమచంద్ర పాల్గొని విద్యావేత్తలలో రోబోటిక్స్ ఆవిష్కరణలలో సవాళ్లు అంశంలో ఏడు లెవెల్స్ సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకొని "ఇన్నోవేషన్ ఛాంపియన్



అవార్డు" గెలుచుకున్నారు. వీరిని పాఠశాల కర్నల్ రాజాదత్త, ప్రిన్సిపల్ వి.లింగయ్య,ఆర్మీ జీసివో ధర్మరాజు, వైస్ ప్రిన్సిపల్స్ కే.శ్రీనివాస్ మరియు సిహెచ్ ప్రమోద్ రాజులు అభినందించారు.

# అమలాపురంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాలలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఏపీ శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి, గరికిపాటి నరసింహరావు, చాగంటి కోటేశ్వరరావు, తదితరులు ముఖ్య అతిథులుగా




హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల ప్రత్యేకతను చాటేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భాషాభిమానులు తరలివచ్చారు.

# పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

## -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 28**

పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం స్థానిక 28వ వార్డు వినాయకుని గుట్టపై ఎన్టీఆర్ భరోసా సామాజీక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,**

గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ పెంచుతానని నిలువున మోసం చేశారని, ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచే పెంచిన పింఛన్ పేదలకు అందజేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఒక ప్రశాంతమైన వాతావరణంలో సంక్షేమం పేద ప్రజలకు అందుతోందని చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీఆర్‌డీసీ సెట్2026 బ్రోచర్‌ను ప్రిన్సిపల్ నయీం బాను ఆవిష్కరించారు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 28**




ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (ఏపీఆర్‌డీసీ), నాగార్జునసాగర్‌లో ఏపీఆర్‌డీసీ సెట్2026 ప్రవేశ పరీక్ష బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సిపల్ నయీం బాను ఘనంగా ఆవిష్కరించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ఏపీఆర్‌డీసీ స్థాపించబడిందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినా విద్యలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం వంటి సదుపాయాలు అందించడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఏపీఆర్‌డీసీ సెట్2026 ప్రవేశ పరీక్ష 24 ఏప్రిల్ 2026న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దరఖాస్తులు 18 ఫిబ్రవరి 2026 నుంచి 31 మార్చి 2026 వరకు స్వీకరించబడతాయి. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://aprs.apcfss.in సందర్శించాలని సూచించారు.

**ఏపీఆర్‌డీసీ లో అందుబాటులో ఉన్న కోర్సులు:**

బి.ఏ. రాజకీయ శాస్త్రం

బి.కామ్. కంప్యూటర్ అప్లికేషన్లు & పన్నుల పద్ధతులు, పద్ధతులు బి.ఎస్సీ. రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ మరియు జూలాజీకార్యక్రమం చివరిలో అధ్యాపకులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామీణ ప్రతిభను వెలికితీసే ఈ ప్రవేశ పరీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# అర్ధవీడు మండలంలో అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన





**అర్ధవీడు ఫిబ్రవరి 28 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలం అర్ధవీడు సెక్టార్ పరిధిలోని బేసవవారి పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సంబంధిత అధికారులు పరిశీలించారు. సీడీపీఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలో కేంద్రం పనితీరు, పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

కేంద్రంలో నమోదైన చిన్నారుల హాజరు వివరాలు, పోషకాహార పంపిణీ విధానం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందిస్తున్న సేవలపై అధికారులు విచారణ చేశారు. ప్రస్తుతం కేంద్రంలో 24 మంది చిన్నారులు ప్రీ-స్కూల్ విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు ప్రతిరోజూ సమయానికి ఆహారం అందజేయడంతో పాటు విద్యా కార్యకలాపాలు సక్రమంగా నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

ఈ సందర్భంగా సూపర్ వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్ర నిర్వహణకు సంబంధించిన రికార్డులను అధికారులకు చూపించారు.

భవన సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కేంద్ర సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

# ప్రజాదర్బార్ ను సద్వినియోగం చేసుకోండి:-ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 28**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించే ప్రజాదర్బార్ ను సద్వినియోగపరుచుకోవాలని శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఫిర్యాదులను అర్జీల రూపంలో ఎమ్మెల్యే అందించాలని పేర్కొంది.

అలానే ఉదయం 9 గంటలకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదగా అందజేస్తారని వెల్లడించింది.




# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవోఎం.రవిచంద్రతో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదిన రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైకో పేటీఎం బ్యాచ్ రెచ్చిపోతే తాటతీస్తాం..!

**- తరాలు మారిన పిన్నెల్లి సోదర్ల నేర చరిత్రను మరవరు ..!**
**- జల్ జీవన్,అమృత్ స్కీములతో తాగునీటికి శాశ్వత పరిష్కారం..!**
**- వరికపూడిశెల పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం..!**
**- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 28.**

వైసీపీ సైకో పేటిఎం బ్యాచ్ రెచ్చిపోతే తాటతీస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక 28. 29 వ వార్డుల నందు పర్యటించి, ఆయన వార్డుల్లో రూ. 2.55 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లును, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో విషపు రాతలు రాస్తున్న వైసీపీ పేటీఎం టీం పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. త్వరలో బ్లూ బ్యాచ్ కు బుద్ధి చెప్తుమని మండిపడ్డారు. రెండు దశాబ్దాలుగా మాచర్ల నియోజకవర్గాన్ని దారుణంగా దోచుకుని, దందాలకు పాల్పడిన పిన్నెల్లి సోదర్లు అవినీతిని తరతరాలు చెప్పుకుంటాయని విమర్శించారు. నియోజకవర్గాన్ని లూటీ చేసి.., ప్రజా సమస్యలను గాలికొదిలేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే మాచర్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి జరుగుతుంటే, అది చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలకు దిగుతూ.., పేటీఎం సైకోలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శించడానికి విషయం లేక, చేస్తున్న విష ప్రచారాన్ని మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు.

**జల్ జీవన్, అమృత్ స్కీములతో తాగునీటికి శాశ్వత పరిష్కారం..!**

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగు, సాగు నీటికి సంబంధించిన ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యేజూలకంటి వెల్లడించారు.

నియోజకవర్గంలో దాదాపు రూ. 1200 కోట్ల జల్ జీవన్ పనులు, రూ.130 కోట్లతో ప్రారంభంకానున్న అమృత్ స్కీమ్ ప్రాజెక్టుల పూర్తితో అనాదిగా నియోజకవర్గం ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. ఇప్పటికే పైపులైన్ పనులు గ్రామాల్లో శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. త్వరలో మౌళికవసతుల కల్పనకు మరిన్నీ శంకుస్థాపనలు జరుగుతాయని చెప్పారు.

**వరికపూడిశెల పూర్తి చేస్తాం ..!**

పల్నాడు ప్రజల జీవ నాడి వరికపూడిశెలను కూటమి ప్రభుత్వ హయంలో సీఎం చంద్రబాబు పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తారని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు.

రూ. 3,100 కోట్లతో నిర్మిస్తున్న అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాలుపూర్తిచేసుకుని,పనులు ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వరికపూడిశెల పూర్తి అయితే, వేల ఎకరాలకు సాగు, లక్షలాది మంది తాగు నీరు అందుతోందని చెప్పుకొచ్చారు.

ఈ సమావేశంలో ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం..ఎమ్మెల్యే అమిలినేని

**-విద్యుత్ లైట్లు, చుట్టు కంప చెట్లు తొలగించి ఇబ్బంది లేకుండా చూస్తా.**
**- పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు.**






**కుందుర్పి ఫిబ్రవరి, 28, జనసముద్రం న్యూస్:**

విద్యార్థుల చదువు కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని కళ్యాణదుర్గంలో కూడా విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తనిఖీ చేశారు..వసతి గృహంలో ఉన్న గదులు, లైబ్రరీ, మినరల్ వాటర్ ప్లాంట్ వంటగది అన్ని పరిశీలించారు..వసతి గృహం కొండకు ఆనుకుని ఉండటం వలన తరచు ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయని, వీధి లైట్లు లేకపోవడం, చుట్టూ కంపచెట్లు పెరిగి విద్యార్థులు బయపడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని దృష్టికి వసతి గృహం నిర్వాహకులు, విద్యార్థులు తీసుకువచ్చారు..స్పందించిన ఎమ్మెల్యే వారంలోగా వసతి గృహం చుట్టూ ఉన్న కంపచెట్లు తొలగించి, వీధిలైట్లు వేయిస్తానని హామీ ఇచ్చారు..అలాగే అటవి శాఖ అధికారులతో చర్చించి కాంపౌండ్ వాల్ చుట్టూ అవకాశం ఉంటే వేయించేలా చూస్తామని తెలిపారు..వసతి గృహం వద్ద ఎమ్మెల్యే అమిలినేని, అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలను నాటడం జరిగింది.

# ఇంటి ఇంటికి వెళ్ళి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను పంపిణీ చేసిన విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

**- ఆదివారం సెలవు దినం కావటంతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం : యార్లగడ్డ**
**- నియోజక వర్గంలో 47,406 మంది లబ్ధిదారులకు రూ.20 కోట్ల 38 లక్షల 66 వేల రూపాయల మొత్తాన్ని పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం**
**- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తా : యార్లగడ్డ**






**గన్నవరం నియోజకవర్గ జన సముద్రం ప్రతినిధి సురేష్**

దేశం లోనే ఎక్కడ లేని విధం గా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రం లో జరుగుతుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఉదయం ఆయన ఉంగుటూరు మండలం కొయ్యగూరపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో 2.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు.

అక్కడి నుండి పొణుకుమాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, తానా సెక్రటరీ కసుకుర్తి రాజాతో కలిసి ఎన్ఆర్ఐ తానా తరఫున పీ4 కార్యక్రమంలో భాగంగా రైతులకు 10 లక్షల రూపాయల విలువైన స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఎన్ఆర్ఐ తానా తరఫున గన్నవరం నియోజకవర్గంలో పీ4 లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలి అని వారిని కోరారు.

ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటవ తేదీన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామని తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా శనివారమే ఈ పంపిణీ చేపట్టామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 47,406 మంది లబ్ధిదారులకు 20 కోట్ల 38 లక్షల 66 వేల రూపాయల మొత్తాన్ని పెన్షన్ల రూపంలో అందజేసినట్లు వివరించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని నిలువుదోపిడీ చేశారని ఆయన విమర్శించారు.

గత ప్రభుత్వ హయంలో గన్నవరం, బాపులపాడు మండలాలకు ఒకే తాసిల్దార్ ఉండటంతో అధికారం దుర్వినియోగం అయిందని, రెవిన్యూ రికార్డుల్లో భారీగా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించారు. గన్నవరంలో ప్రస్తుత ఎమ్మార్వో కబ్జా కోరల నుండి 35 ఎకరాల ప్రభుత్వ భూమిని రికవరీ చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూరల్ ప్రాంతానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కేటాయింపునకు సీఎం నుండి అంగీకారం లభించిందని, డిసిపి మురళి మరియు స్థానిక తాసిల్దార్లతో స్థల పరిశీలనపై చర్చించామని తెలిపారు. రాబోయే రోజుల్లో నున్న పోలీస్ స్టేషన్‌ను ఎస్హెచ్ఓ పరిధిలోకి తీసుకురావడానికి,

రామవరప్పాడులో సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గన్నవరంలో త్వరలోనే అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని, రామవరప్పాడులో కూడా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నైనవరంలో కృష్ణా యూనివర్సిటీని, ఎయిర్‌పోర్ట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సీ-డాక్ (జ-ణాజ)ను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, కేసరపల్లి గ్రామంలో పీ4 కార్యక్రమంలో భాగంగా ఎజూ వారి ఆధ్వర్యంలో AI డేటా సెంటర్ ను మార్చ్ నెలాకరుకు ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, సుంకర రాజేష్, సుంకర రాజేంద్రప్రసాద్, కొండ రాంబాబు, కొలవేంటి నాగబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, తుమ్మల లత, పోతినేని రామకృష్ణ, దాసరి వెంకట బాపినీడు, కొరివి మాధవి, కొణిజేటి సాంబయ్య, కొల్లిపల్లి జైపాల్, పాతూరు రత్నాకర్, దాసరి నాగేంద్ర, తుమ్మల జగదీష్, యంగ్ ప్రొఫెషనల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపురంలో చురుగ్గా సాగుతున్న పక్కా డ్రైనేజీ నిర్మాణ పనులు

**కృష్ణాజిల్లా,గన్నవరం మండలం (ఫిబ్రవరి 28)**
**జన సముద్రం ప్రతినిధి సురేష్**

అల్లాపురం గ్రామం, దళితవాడలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్వహణలో, ఉప సర్పంచ్ గుండాల అచ్చయ్య సమక్షంలో పక్కా డ్రైనేజీ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

చాలా సంవత్సరాల తర్వాత దళితవాడ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పక్కా డ్రైనేజీలు నిర్మాణం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సైన్స్ ఎక్స్పో" వినూత్న ప్రదర్శనలతో ముస్తాబైన గన్నవరం నారాయణ పాఠశాల.



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నారాయణ పాఠశాలలో శనివారం నేటి ఆధునిక కాలంలో విద్యార్థిగా పుస్తక విజ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకత అంశాలను వెలికి తీయడం కోసం, ప్రయోగాత్మక విద్యపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సైన్స్ ఎక్స్పోను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ భాషా వివరించారు. ఈ ప్రదర్శనలో ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సుమారు 150 ప్రాజెక్టులు పైగా ప్రదర్శించారు. ముఖ్యమైన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగును అరికట్టే పద్ధతులు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రత్యామ్నాయాలు సోలార్ ప్యానల్స్ విండ్ మిల్స్ మరియు ట్రాఫిక్ నియంత్రణ కోసం సెన్సార్లు వినియోగం అంతరిక్ష జ్ఞానం చంద్రయాన్ ప్రాజెక్ట్ పై ప్రత్యేక ప్రదర్శన ఆలోచింప చేసే లైవ్ డెమోలు ప్రత్యక్షంగా అవి పని చేసే విధానాలు, అగ్నిపర్వతాలు ఏ విధంగా పేలతాయి,హైడ్రాలిక్ లిఫ్ట్,డీజే సిస్టం, వెల్డింగ్ ఫ్లేమ్ సెన్సార్ సిస్టం మొదలైనవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాక భవిష్యత్తులో శాస్త్రవేత్తలను తయారు చేసేటందుకు ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగ పడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ గారు తెలియజేస్తూ విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ఏ. జి. ఎం.సత్తిరెడ్డి, విద్యార్థులను అభినందించారు .అకాడమిక్ డీన్ నవీనా , ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపరిటాల సునీత ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28, అనంతపురం జిల్లా:**

ఎమ్మెల్యే పరిటాల సునీత అక్క ఆదేశాల మేరకు ఈరోజు కోడిమి గ్రామం జ్యోతి బస్ కాలనీ, ఆటోనగర్ ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మొత్తాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ కో-కన్వీనర్ కుమ్మర వన్నూరు స్వామి పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. కోడిమి గ్రామ విఆర్వో రమేష్, ఆటో కాలనీ శివప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



గ్రామస్థులు ప్రభుత్వం అందిస్తున్న భరోసా పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# గన్నవరంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు





**గన్నవరం, ఫిబ్రవరి 28: జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణా జిల్లా గన్నవరంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. గన్నవరం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి పూలమాలలు వేసి టైలర్లు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మానవ నాగరికతలో వస్త్రధారణకు ఉన్న ప్రాముఖ్యతను, ఆ వస్త్రాలకు రూపకల్పన చేసే టైలర్ల కృషిని కొనియాడారు. కుట్టు మిషన్‌ను కనుగొని లక్షలాది మందికి ఉపాధిని కల్పించిన విలియమ్స్ హావే సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ వేడుకల్లో గన్నవరం టైలర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బి. వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె. కృష్ణయ్య, డి. శ్రీనివాసరావు, బి. సుబ్బారావు, బి. వెంకట్రావు, బి. ప్రసాద్ రాజా, నాని, ఏసు, డేవిడ్, డి.సి.హెచ్. కృష్ణ, పి. మల్లి రంగారావు, పాలయ్య, ఈశ్వర్, బి. వెంకటరమణయ్య, ఈశ్వర్ షాన్ భాష, సర్దార్ చాన్ బాషా, జీలకర్ర శ్రీను, ఆఫీస్, రాంబాబు, అశోక్, షేక్ బాజీ, చిత్రగోపాల్, బి. శ్రీను, ప్రసాద్, డి. ఈశ్వర రావు, బి. వెంకట్రావు, తూతాపూర్ వెంకట్రావు, బూరి బాబు, రవి, శివాజీ, పి. వెంకటేశ్వరరావు, విజయ్, జె.కె, వలీ, భాష బ్రదర్స్, చిరంజీవి, సి.హెచ్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహిళా టైలర్లు శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, విజయలక్ష్మి, రజిని, కుమారి, సుశీల, నాగమణి పాల్గొన్నారు.

# 24వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 28:**

మార్చి 1వ తేదీ ఆదివారం కావటం వల్ల ఒకరోజు ముందుగానే అనగా ఫిబ్రవరి 28వ తేదీ శనివారమే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24వ వార్డులో సామాజిక పెన్షన్లు మరియు నూతన స్పౌజ్ పెన్షన్ కార్యక్రమం జరిగింది. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత కోమటి వీరు, వార్డు అధ్యక్షులు బొమ్మరబోయిన పూర్ణచంద్రరావు, 55వ బూత్ ఇంచార్జి పుర్రు నాగేశ్వరరావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# చిన్న వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 28 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు సందర్భంగా ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. శ్రీవారి నిత్య కల్యాణంలో 97 జంటలు పాల్గొన్నారు.భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి వై. భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# ఘనంగా శ్రీప్రజ్ఞ పాఠశాలలో విజ్ఞాన మేళా..

# విద్యార్థుల మేధస్సుకు అద్దం పట్టిన సైన్స్ ఎక్స్‌పో








**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 28:**

గన్నవరం శ్రీ ప్రజ్ఞ పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన 'సైన్స్ ఎక్స్‌పో – 2026' ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, శాస్త్ర సాంకేతిక రంగాలపై వారికి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు సుమారు వందకు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు.

ముఖ్యంగా:

అంతరిక్ష విజ్ఞానం: ఇస్రో రాకెట్ లాంచింగ్ నమూనా ద్వారా రాకెట్ ప్రయోగం జరిగే తీరును విద్యార్థులు వివరించిన తీరు అద్భుతంగా ఉంది.

పర్యావరణం – పరిశుభ్రత: తక్కువ ఖర్చుతో కూడిన 'వాటర్ ప్యూరిఫికేషన్' (నీటి శుద్ధీకరణ) పద్ధతులు, వ్యర్థ పదార్థాల నిర్వహణపై చేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. ఆధునిక సాంకేతికత: హైడ్రాలిక్ క్రేన్ల పనితీరు, భవిష్యత్ టెక్నాలజీ అయిన 3డి హోలోగ్రామ్ వంటి వినూత్న ప్రయోగాలు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనంగా నిలిచాయి.

కేవలం సైన్స్ ప్రాజెక్టులకే పరిమితం కాకుండా, భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ విద్యార్థులు రూపొందించిన అయోధ్య రామ మందిరం నమూనా ఈ ఎక్స్‌పోలో హైలైట్‌గా నిలిచింది. శాస్త్ర సాంకేతికతతో పాటు సాంప్రదాయ విలువలను గౌరవించేలా విద్యార్థులు చేసిన ఈ ప్రయత్నాన్ని అందరూ కొనియాడారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సూరి పవన్ కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, వారు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మకంగా ఆలోచించేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు శైలజ రాజరాజేశ్వరి మాట్లాడుతూ..

విద్యార్థులు ప్రదర్శించిన ప్రతి ప్రాజెక్ట్ వెనుక వారి కష్టం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ పిల్లల ప్రతిభను స్వయంగా చూసిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# దశాబ్దాలుగా వెంటాడుతున్న సమస్యకు ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో శాశ్వత పరిష్కారం

**- ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో ఏ.కొండూరు మండలానికి కృష్ణాజలాలు**

**- జలజీవన్ మిషన్ కింద కిడ్నీ బాధితులకు కృష్ణాజలాలు అందించే పనులు పూర్తి**

**- కృష్ణానది నుంచి తాగునీరు అందించేందుకు పూర్తైన పైప్‌లైన్ల ఏర్పాటు, ట్యాంకుల నిర్మాణం**

**- మొత్తం 38 ప్రభావిత ప్రాంతాలకూ ఒకేసారి నీరు అందించేలా ఏర్పాట్లు**

**- ఈ కార్యక్రమాన్ని మార్చి నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు**

**- ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు లేదా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం**





**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో కిడ్నీ బాధితులకు స్వచ్ఛ జలాలు అందించేందుకు జలజీవన్ మిషన్ కింద సూమారు రూ.50 కోట్ల తో నిర్మిస్తున్న కృష్ణా జలాల ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. మండలంలోని 38 గ్రామాలకు 100 శాతం ఇంటింటా పైపు కనెక్షన్లు (ఫీ్ఎుజలు) కల్పించే లక్ష్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ సీపీడబ్ల్యూఎస్ విస్తరణ పనులు వేగవంతం చేయించారు.

ఏ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లోని 56,481 జనాబాకు 43 పాత ట్యాంకులు (ఓ.హెచ్.ఎస్.ఆర్ లు) రిపేరు చేయించటంతోపాటు, 12 కొత్త ట్యాంకులు (ఓ.హెచ్.ఎస్.ఆర్ లు) నిర్మించటం జరిగింది. ఇబ్రహీంపట్నం వి.టి.పి.ఎస్ కెనాల్ నందు ఫిల్టర్ చేసి ఈ 55 ట్యాంకులకు (ఓ.హెచ్.ఎస్.ఆర్ లు) శుద్ధి చేసిన నీటిని కుదప వరకు, అక్కడి నుంచి విస్సన్నపేట, గంపలగూడెం, .కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో ఇంటింటికి త్రాగునీటి సరఫరా చేయబడు తుంది.

జల్ జవన్ మిషన్ కింద 2023 లో సూమారు 50 కోట్ల వ్యయంతో కృష్ణా జలాల ప్రాజెక్ట్ మంజూరు కాగా, గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా చేసింది. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ కిడ్నీ బాధితులకు కృష్ణాజలాలు అందించాలనే లక్ష్యంతో తరుచూ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమావేశాలు నిర్వహించి..పనులు వేగవంతం అయ్యే విధంగా కృషి చేశారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ కు ముందు ఆర్.డబ్ల్యూ.ఎస్ (గ్రామీణ నీటి సరఫరా) తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ జవనరి 10వ తేదీ ఏ కొండూరు మండలం కోదూరు, పెద్ద తండా గ్రామాల్లో పర్యటించి స్వయంగా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు, నాణ్యత, పైపు లైన్ ఏర్పాట్లు స్వయం పరిశీలించటం జరిగింది.

మార్చి నెలలోనే కృష్ణా జలాల ప్రాజెక్ట్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇరువురిలో ఒకరు ప్రారంభోత్సవం చేసే అవకాశం వుంది.

సీకేడీ గ్రామాలకు తాత్కాలికంగా ట్యాంకర్ నీరు

ఏ.కొండూరు మండలంలో సీకేడీ ప్రభావం ఎక్కువగా వున్న 21 గ్రామాలకు కుదప సంప్ నుండి 4,000 లీటర్ల సామర్థ్యంతో ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజు తాగునీరు అందే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాట్లు చేశారు. కృష్ణాజలాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు ట్యాంకర్లతో మంచి నీటి సరఫరా జరిగే విధంగా ఎంపీకేశినేని శివనాథ్ ఏర్పాట్లు చేశారు.

కృష్ణాజలాలు సరఫరా అయ్యే 38 గ్రామాలు

1. కుమ్మరికుంట్ల
2. పాత రేపూడి
3. కొత్త రేపూడి
4. ఈస్ట్ మాధవరం
5. వెస్ట్ మాధవరం
6. మెట్ట తండా
7. రేపూడి తండా
8. కృష్ణారావుపాలెం
9. మాన్సింగ్ తండా
10. కేస్య తండా
11. పెద్ద తండా
12. చైతన్య నగర్
13. చీమలపాడు
14. వెంకట తండా
15. లక్ష్మీపురం
16. దీప్లా నగర్
17. కరుణాపురం
18. కొండూరు తండా
19. ఎ.కొండూరు
20. పాత కొండూరు
21. అట్లప్రగడ
22. గొల్లమందల
23. గొల్లమందల తండా
24. రామచంద్రాపురం
25. కంభంపాడు
26. కోడూరు
27. మారేపల్లి
28. గునిచింతలపాడు
29. పోలిసెట్టిపాడు
30. కోమటికుంట
31. గోపాలపురం
32. వల్లంపట్ల
33. కొత్తూరు
34. H/W ఆఫ్ హరిజనవాడ
35. వడ్డెర బజార్ ఆఫ్ వల్లంపట్ల
36. జీల్లకుంట
37. రెడ్డి బజార్ ఆఫ్ వల్లంపట్ల
38. జానలగడ్డ

ఇంటింటా పైపు కనెక్షన్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుండటంతో ఎ.కొండూరు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈప్రాజెక్ట్ తో శాశ్వత పరిష్కారం చూపించినందుకు ఎంపీకేశినేనిశివనాథ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పోలవరం నియోజకవర్గంవైసీపీ నుండి టిడిపిలోకి భారీచేరికలు

**ఏలూరు జిల్లా, పోలవరం మండలం, జన సముద్రం న్యూస్ మార్చి1 (ప్రతినిధి):**

పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆకర్షితులై పోలవరం మండలానికి చెందిన పలువురు కీలక వైసీపీ నాయకులు ఈరోజు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య సమక్షంలో పోలవరం నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు టీడీపీలో చేరారు.

టీడీపీలోచేరిన ప్రముఖులలో పోలవరం మండలానికి చెందిన అల్లు జగన్ మోహన్ రావు, నంగి నెడ్డిసత్యనారాయణ, నంగినెడ్డిఆంజనేయులు,

సానపతి రాంబాబు, బోనుమద్ది సత్యనారాయణ, మదేపల్లి నరేష్ బాబు, కుప్పల సతీష్, మాదేపల్లి కనకదుర్గ ప్రసాద్, మార్పినాడి పోసరావు, మాదేపల్లి



సత్యామణికంఠ, మండిగా సత్య గణేష్ ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసిపార్టీలోచేరుతున్నట్లు నాయకులు ప్రకటించారు.




రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ చేరికతో పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని బొరగం శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో పోలవరం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, బుట్టాయగూడెం తెలుగుదేశంమండలపార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# రూ.5,456.26 కోట్లతో టీటీడీ 202627 బడ్జెట్ ఆమోదం

- "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ప్రారంభం
- విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం
- రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల
- టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు
- ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుని విగ్రహం ఏర్పాటు
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28:**
టీటీడీ202627ఆర్థికసంవత్సరానికిరూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.
తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యాంశాలు

- రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయింపు. ఇందులో భాగంగా డిజిటల్ క్లాస్ రూములు, అదనపు హాస్టల్ బ్లాకులు, వంట గదుల ఆధునీకరణ, ఇతర మౌలిక సదుపాయాలు వంటి సమూలమైన మార్పులను తీసుకొచ్చేందుకు ఆమోదం.

- భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం భక్తులు మొక్కుల రూపంలో శ్రీవారి హుండీలో కానుకలు వేస్తున్నారు. ఇందుకు బదులుగా భక్తులు తిరుమలలో ఏర్పాటు చేసే కౌంటర్లలో UPI ద్వారా చెల్లింపులు చేస్తే అందుకు తగిన ముడుపు పత్రాలు అందజేస్తారు. వాటిని నేరుగా శ్రీవారి హుండీలో వేయవచ్చు. తద్వారా భక్తులు నగదు, నాణేలు తీసుకువచ్చేందుకు ఉన్న ఇబ్బందులు తొలగుతాయి.

- తిరుమలలో భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో అన్న ప్రసాద భవనం, ఆధునిక వంటశాలను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించేందుకు రిలయన్స్ సంస్థ రూ.100 కోట్ల నుండి రూ.120 కోట్లు విరాళం అందించేందుకు ముందుకు రావడంతో పనులు ప్రారంభించేందుకు ఆమోదం.

- ఆలయాలు, ప్రాకారాలు, రాజ గోపురాలు తదితర నిర్మాణాలకు అయ్యే ఖర్చును దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలను మార్పు చేసేందుకు ఆమోదం.

- ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం ఏర్పాటుకు గాను డ్రై ఐల్యాండ్ నిర్మించేందుకునిర్ణయం. అందుకుగాను రూ.20.17 కోట్లతో పనులకు ఆమోదం.

- కోయంబత్తూర్, గువహటి, బెలగావి, అదేవిధంగా పాట్నా వద్ద మోకామ నగరంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు టీటీడీకి కేటాయించిన భూమిని తీసుకునేందుకు ఆమోదం.

- వకుళమాత ఆలయంలో అక్షర గోవిందం పేరుతో అక్షరాభాస్య కార్యక్రమం ప్రారంభించాలని నిర్ణయం.

- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే దాదాపు 70 వేల మంది భక్తులకు ఈ ఏడాది అదనంగా రూ.50 విలువ చేసే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందించాలని నిర్ణయించాం. గత ఏడాది తలంబ్రాల ప్యాకెట్ కిట్‌ను అందించిన విషయం తెలిసిందే.

- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా రూ. 4.25 కోట్లతో విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

- ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్ మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా తిరుపతిలో 356 మంది, తిరుమలలో 371 మంది భద్రత సిబ్బంది నియామకానికి ఆమోదం.

- అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో ఎక్స్ రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటుకు ఆమోదం.

- తిరుమల, తిరుపతిలోని టీటీడీ గోశాలలు, పలమనేరులోని శ్రీవేంకటేశ్వర ఇంక్యూబేషన్ సెంటర్ లలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం.

- టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పని చేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించేందుకు గాను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం.

- పార్వతీపురం మన్యం జిల్లాలో శ్రీ వేంకటేశ్వర దివ్య క్షేత్రం నిర్మాణానికి రూ.14.25 కోట్లు కేటాయింపు.

- తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఆమోదం.

- దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, సత్రాలు, విశ్రాంతి భవనాలు, యాత్రికుల వసతి సముదాయాలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో రూ.10.75 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం.

- ఇటీవల చాలామంది తమ స్వప్రయోజనాల కోసం తిరుమలలో అసత్య కథనాలతో రీల్స్ చేసి సోషియల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఎంతో భక్తితో తిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల మనోభావాలను దెబ్బతినేలా పోస్టు పెట్టేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరిస్తోంది.

ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం,డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ

## ఎంపీడీవో సుజాత పాల్గొనగాడ అయోధ్య, ఒంటిమిట్ట శ్రీరామమందిరం నమూనాలు కట్టిపడేశాయి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 28:**
జాతీయ సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త సీ వీ రామన్ కనుగొన్న 'రామన్ ప్రభావం'కు గుర్తింపుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత హాజరై విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు. పాఠశాల కరస్పాండెంట్ రమతులసి, ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా వీక్షించి అభినందించారు.
విద్యార్థులు సౌరశక్తి ఆధారిత ఇల్లు, వర్షపు నీటి సంరక్షణ విధానం, గాలి శక్తి టర్బైన్, జలవిద్యుత్ నమూనా, స్మార్ట్ సిటీ, ఆటోమేటిక్ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, డ్రిప్ ఇరిగేషన్, బయోగ్యాస్ తయారీ, ఎలక్ట్రిక్ కార్, భూకంప సూచిక, నీటి శుద్ధి యంత్రం, గ్రీన్ హౌస్ ప్రభావం, అగ్నిపర్వత విస్ఫోటనం, రక్త ప్రసరణ వ్యవస్థ, మానవ మెదడు నిర్మాణం, రోబోటిక్ చేయి, సేంద్రియ వ్యవసాయం, ఎలక్ట్రోమాగ్నెట్, సౌర కుటుంబ నమూనా తదితర అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్టును విద్యార్థులే వివరించడం ఆకట్టుకుంది.
బయాలజీ విభాగంలో డి.ఎన్.ఎ నిర్మాణ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డబుల్ హెలిక్స్ ఆకారంలో ఉండే డి.ఎన్.ఎ ద్వారా వారసత్వ లక్షణాలు తరతరాలకు సంక్రమిస్తాయని విద్యార్థులు వివరించారు. వైద్యరంగం, ఫోరెన్సిక్ పరిశోధనలో దాని ప్రాముఖ్యతను తెలియజేశారు.
సామాజికసాంస్కృతిక విభాగంలో రూపొందించిన అయోధ్య రామ మందిరం , ఒంటిమిట్ట కోదండ రామస్వామి మందిర నమూనాలు సందర్శకులను కట్టిపడేశాయి. ఆలయ నిర్మాణ శైలి, శిల్పకళా నైపుణ్యాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రతిబింబించారు. ఈ నమూనాలకు 'సూపర్ వన్'గా ప్రశంసలు లభించాయి.
ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ప్రతిభలో ఏమాత్రం తగ్గరని ఈ ప్రదర్శనలు నిరూపిస్తున్నాయని తెలిపారు.
ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ అనేది విద్యార్థుల ఆలోచనా శక్తికి వేదిక అని పేర్కొన్నారు. పుస్తకాల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని ప్రాయోగికంగా చూపించే అవకాశమే ఈ కార్యక్రమమని తెలిపారు.
భవిష్యత్తులోసమాజానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు తయారవ్వాలంటే ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు.
కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు, సందర్శకులు విద్యార్థుల ప్రతిభపై ప్రశంసలు కురిపించారు.
విజ్ఞానానికి పునాది వేసే ఈ సైన్స్ ఫెయిర్ స్థానికంగా విశేష ఆదరణ పొందింది.

# అక్రమ కొళాయి కలెక్షన్లు, పైపు లైన్లను తొలగించాల్సిందే

-తాగునీటి సమస్యను ఎదుర్కోడానికి అవసరమైన చర్యలు కై.
-యాక్షన్ ప్లాన్ తయారుచేసి మంజూరు చేయడానికి తగు చర్యలు.
-అనంత జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద ఆదేశాలు మేరకు .
-మండల అభివృద్ధి అధికారి ఈ,లక్ష్మీ శంకర్.

**కుందుర్పి, ఫిబ్రవరి 28, జనసముద్రం న్యూస్ :.**
మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమ కొలాయి కనెక్షన్లు, అక్రమ పైప్ లైన్ లును ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగిస్తారని కుందుర్పి మండలఎంపీడీవో, ఈ ,లక్ష్మీ శంకర్ షా తెలిపారు. శనివారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో నీటి ఎద్దడి నివారణకు తీసుకునే చర్యలపైన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమ కొళాయి కనెక్షన్లు ,అక్రమ పైప్ లైన్లు తొలగించాలన్నారు. రాబోయే తాగునీటి సమస్య ఎదిరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి, యాక్షన్ ప్లాన్ తయారుచేసి మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్ ఆదేశించారని వివరించారు. మండలంలో ఇప్పటికే వేసవి ప్రారంభం దృష్ట్యా పలుచోట్ల తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని గుర్తు చేశారు అందరూ పంచాయితీ అభివృద్ధి అధికారులు తమ తమ గ్రామాలలో అక్రమంగా వేసుకున్న మంచినీటి కొళాయిలు. పీఎం సభ్యులకు వేసిన అక్రమ పైప్ లైన్ లు వెంటనే తొలగించాలని ఆదేశించారు. రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఎక్కడెక్కడ రాగలదో గుర్తించి, దాని నివారించ డానికి అవసరమైన యాక్షన్ ప్లాన్ తయారుచేసి అవసరమైన పనులు చేపట్టడానికి సిద్ధం కావాలని ఆదేశించారు.
ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం కానీ అలసత్వం కానీ అధికారులు ప్రదర్శించిన వారిపై తీవ్ర చర్యలు తీసుకోబడతాయని, సంబంధిత అధికారులతో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి సిఫారసు చేస్తామని పేర్కొన్నారు. మండలంలో రాబోయే తాగునీటి సమస్య నివారణకు ప్రజలందరూ పంచాయతీఅధికారులు సిబ్బందితో సహకరించాలనిచెప్పారు, అక్రమంగా వేసుకున్న తాగునీటి కొళాయిలు పైప్ లైన్లు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బందిని పాల్గొన్నారు.



# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 28 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం విజయవాడ వాస్తవ్యులు కృత్తివెంటి. కిషోర్ కుమార్ దంపతులు రూ. 1,01,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈవొ మెట్టపల్లి దుర్గారావు విరాళం బ్రాండును అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం

## కొయ్యలగూడెం లో సైన్స్ దినోత్సవంలో ఎగ్జిబిట్స్ ను పరిశీలిస్తున్న తహసీల్దార్.



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 28,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం అశోక్ నగర్ లో సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్స్ స్టాల్, జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం పాఠశాలలు మరియు హైస్కూల్స్ లలో ఘనంగా నిర్వహించారు.
కొయ్యలగూడెం సిద్ధార్థ నగర్ స్కూల్లో, అశోక్ నగర్ లలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశీల్దార్ ఎన్ నాగరాజు పరిశీలించారు. వారు తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి అభినందించారు.విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయడానికి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు తాము తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను విశ్లేషణాత్మకంగా వివరించారు. సివి రామన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. బయ్యన్నగూడెం, సరిపల్లి, గవరవరం, కన్నాపురం గ్రామాలలోని వివిధ ప్రాథమిక మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ హై స్కూల్స్ లలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించి సివి రామన్ చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు.

# చెరువుల ఆక్రమణపై చర్యలు ప్రారంభం

- కొయ్యలగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ పీడబ్ల్యుడి శాఖ అధికారులు.




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 28,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో తాగునీరు, సాగునీటి చెరువుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు పిడబ్ల్యుడి ఏఈ రాహుల్ భాస్కర్ పేర్కొన్నారు.
తహసిల్దార్ ఎన్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోచెరువుల క్రమబద్ధీకరణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. అధికారులు మాట్లాడుతూ మండలంలో 68 చెరువుల నుంచి సర్వే చేపట్టగా అవి ఆక్రమణలకు గురైనట్లు తేలింది అన్నారు. చెరువుల ఆక్రమణలతో భూగర్భ జలాలు 70 మీటర్ల లోతు పైబడి అడుగంటాయని దీంతో భవిష్యత్తులో తాగు, సాగునీటి కొరత ఏర్పడబోతోంది అన్నారు. సమస్య నివారణకు కలెక్టర్ దృష్టి సారించారని ఈ నేపథ్యంలో ఆక్రమణలు తొలగించడం చెరువులలో పూడిక తొలగింపు, గట్ల పటిష్టత మొక్కలు నాటించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ ఎల్ శ్రీనివాస్, డిటి వెంకటలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ విజయ భాస్కర్ పదవి వీడ్కోలు సభ

## సేవలను కొనియాడిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 28**
గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండల కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని సర్పంచ్ పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీల ఆధ్వర్యంలో, ఎంపిడిఓ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సభ , సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
**ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిడిఓ మాట్లాడుతూ..**
గత ఐదేళ్లుగా గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న సర్పంచులకు భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బొమ్ములూరు సర్పంచ్ కాటూరు విజయ్ భాస్కర్ కు ప్రత్యేక సన్మానం జరిగింది. ఎంపీపీ, జడ్పీటీసీలు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.
బొమ్ములూరు గ్రామ ఎంపీటీసీ దంపతులు సర్పంచ్ విజయ్ భాస్కర్ ను చిరు సన్మానంతో గౌరవించారు.
ఈ వీడ్కోలు సభలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, మండల కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
సన్మానం పొందిన సర్పంచులు తమ పదవీ కాలంలో సహకరించిన అధికారులకు, తోటి ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు..

# జగన్ ప్రభుత్వమే మిన్న,

## - టైలర్స్ డే వేడుకల్లో దర్జీల మనోగతం




**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 28,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో టైలర్ల పరిస్థితి ప్రస్తుతం కన్నా గత ప్రభుత్వంలోనే మిన్నగా ఉందని శ్రీ రామావిలియం హో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి ఆంజనేయరాజు పేర్కొన్నారు. శనివారం గణేష్ సెంటర్లో నిర్వహించిన టైలర్స్ డే వేడుకలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జగన్ ప్రభుత్వంలో టైలర్లకు అందించే ఆర్థిక భృతి వారి జీవనోపాధికి ఎంతగానో దోహద పడిందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సోమరాజు అన్నారు. గ్రామాభ్యుదయానికి ఇప్పటి విలువల ప్రకారం దాదాపు ఆరు కోట్ల రూపాయల విలువైన స్థలాలను టైలర్ అసోసియేషన్, గణపతి యువజన సేవా సంఘాలు ప్రభుత్వానికి విరాళంగా అందించాయన్నారు. 50 ఏళ్లు నిండిన టైలర్లకు పెన్షన్, ప్రతి టైలర్ షాప్ కి 100 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందజేయాలని టైలర్లు కోరారు. ముందుగా విలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు.
గణపతి యువజన సంఘం గౌరవాధ్యక్షులు మట్టా సూర్యచంద్రరావు, జేష్ట రామకృష్ణ గౌరవ అధ్యక్షులు రామదాసు వెంకటరమణ. జిల్లా కార్యదర్శి సిహెచ్ మధుబాబు, సంకు కృష్ణ, పెదపూడి స్వామి, కర్రి శ్రీనివాస్, ఎం మహాలక్ష్మి, మంగతాయారు, చవల రామలక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**- ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు వ డివిజన్ లో ప్రజాదర్బార్**
**- సమస్యలు పరిష్కారం భారీగా తరలివచ్చిన ప్రజానీకం**





**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వారం క్రమం తప్పకుండా 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహిస్తుందని టిడిపి నాయకులు వెల్లడించారు. ..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతివారం ఒక డివిజన్ లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు శనివారం పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్ పాత రాజేశ్వరి పేటలోని సాయిబాబా గుడి రోడ్ , కరీముల్లా టీ సెంటర్ వద్ద ప్రజాదర్బార్ నిర్వహించటం జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్ప భవకుమార్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, 56వ డివిజన్ ప్రెసిడెంట్ పెద్దిన శ్యామ్ సుందర్, టిడిపి సీనియర్ నాయకులు కరణం జగన్ మోహన్ రావు లు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్భార్ కి ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అధిక సంఖ్యలో తరలిరావటం జరిగింది.

టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరగా, అధికారులు కొన్ని సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు.

ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు.

ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు.ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళు ,,, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను ఆన్‌లైన్ చేసి ఫిర్యాదు చేసిన వారి సెల్‌ఫోన్‌కు మెసేజ్‌ను కూడా పంపుతున్నామని, ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వద్దకే పరిపాలనలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఒక వేదికగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభిస్తుందన్నారు

ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు దనేకుల హరికృష్ణ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ, ఉపాధ్యక్షుడు భవానీ శంకర్, పశ్చిమ నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మోడీ రాజు, పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి బోగవల్లి రమేష్, ఐటిడిపి జిల్లా నాయకురాలు స్రవంతి, ఐటిడిపి నాయకురాలు ప్రియ, పుప్పాల దుర్గా, తెలుగు మహిళ అధికార ప్రతినిధి పట్నాల భార్గవి, టిడిపి మహిళా సినియర్ మహిళ నాయకురాలు బంకా నాగమణి, టిడిపి మహిళ నాయకులు మౌనిక, దుర్గా శాంతి, 56వ డివిజన్ ప్రధాన కార్యదర్శి రియాజ్, యూనిట్ ఇన్చార్లు రాజు, బడేషా, టిడిపి నాయకులు నాయుడు,డివిజన్అధ్యక్షులు బూదాలి నందకుమారి, కుంచం దుర్గారావు, డివిజన్ నాయకులు చీట్ల శివ,బసవేశ్వరరావు, తిలక్ రామ్ సింగ్, శేషారావు, డివిజన్ సీనియర్ నాయకులు సగ్గుర్తి ఈశ్వరరావు, సురేష్, బోస్, గోలి శ్రీనివాసరావు, ఆకుల దుర్గారావు, షేక్ ఖాసీం, కాలే ప్రసాద్, డేవిడ్ రాజు, శ్రీనివాసరావు, వసంత్ , లక్కు శాంతి, వాకాడ శ్రీను, కె.లక్ష్మీ, నాషీద్ లతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్ , ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పుంగనూరు నియోజకవర్గం సదుం, సోమల మండలాలలో ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**దిగువ గొల్లపల్లి లో చామంతి పూల తోటను పరిశీలించిన కలెక్టర్**







**జనసముద్రం న్యూస్, మదనపల్లి (సదుం/ సోమల) ఫిబ్రవరి 28 :**

శనివారం ఉదయం సదుం, సోమల మండలాలలో ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి గ్రామాలను పట్టణాలతో అనుసంధానం చేయడానికి ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం కింద చేపడుతున్న పనులలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలోని T17- పి పి సి రోడ్డు నుండి పి పి సి రోడ్డు వరకు పొట్టెంవాయిపల్లె తిమ్మనాయని పల్లె ద్వారా పొడవు 0.00 కి. మీ నుండి 9.97కి. మీ వరకు జి ఎస్ బి మరియు డబ్ల్యూ ఎం ఎం పూర్తయిన పనులను మరియు సోమల మండలంలో కలికిరి రోడ్డు నుండి నిమ్మనపల్లె మండల సరిహద్దు కందూరు వరకు 8.00 కి. మీ నుండి 15.38 కి. మీ వరకు పూర్తయిన పనులను స్వయంగా పరిశీలించారు.

ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం కార్యక్రమంలో పూర్తి చేయాల్సిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు.

సదుం మండలం, చింతపర్తి వారి గ్రామపంచాయతీ పరిధిలోని దిగువ గొల్లపల్లి సమీపంలోని రైతు గంగిరెడ్డి సాగు చేస్తున్న చామంతి పూల తోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట సాగు విధానం, దిగుబడి, పండించిన పూలను స్థానిక మార్కెట్లతో పాటు సమీప పట్టణాలకు విక్రయిస్తున్నట్లు రైతు కలెక్టర్కు వివరించారు. పూలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయంలో వైవిధ్యీకరణ ద్వారా రైతుల ఆదాయం పెంపు ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, ఉద్యాన పంటల సాగుపై మరింత దృష్టి రైతులు సారించాలని అవసరమైన సాంకేతిక సలహాలు, ఉద్యానవన శాఖ ద్వారా సహాయం అందిస్తామని రైతుకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమాలలో ప్రాజెక్టు అమలు విభాగం ఏఈఈ ప్రవళిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా వేర్పేడు వేశాశ్రమ పీఠాధిపతి పూజ శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానందగిరి స్వాములవారు స్వాగతం పలికిన కార్య నిర్వహణ అధికారి.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.28.**

పాటిమీద జగన్నాధపురం లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చిత్తూరు జిల్లా వేర్పేడు వేశాశ్రమ పీఠాధిపతి పూజ శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానందగిరి స్వాములవారు విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ మరియు ధర్మకర్తల మండల సభ్యులు అందరూ సాదర స్వాగతం పలుకుతూ గజమాలను సమర్పించి రోడ్డు మార్గమున మేళతాళములతో గోవింద నామస్మరణతో కోలాట నృత్యము లతో శ్రీ స్వామి వారి దేవస్థానమునకు ఊరేగింపుగా తీసుకుని వచ్చి దేవస్థాన అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు మరియు శిష్య బృందం చే పూర్ణకుంభము ద్వారా స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం గావించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించి ఉన్నారు. తదనంతరం శ్రీ పరిపూర్ణానందగిరి స్వామీజీ అనుగ్రహ భాషణ కార్యక్రమము నందు ప్రతి మానవుని యొక్క మొదటి దైవం తల్లిదండ్రులు అని మరియు దైవచింతన కలిగి ఉండాలని మరియు ఇతరులకు సహాయ సహకారములు అందించవలసినదిగా భక్తులను ఉద్దేశించి ప్రసంగమును మొదలుపెట్టి ఉన్నారు. తదుపరి దేవస్థాన ధర్మకర్తల మండల చైర్మన్ మరియు సభ్యులు కార్యనిర్వహణాధికారి వార్లు శ్రీ స్వామివారిని ఘనంగా సత్కరించి వారి యొక్క ఆశీస్సులను పొందియున్నారు. తదుపరి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రావి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరు జగన్మోహన్ రావు ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు శ్రీ యలవర్తి శ్రీనివాసరావు డాక్టర్ గోర్జి సత్యనారాయణ మరియు జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి బురగడ్డ శ్రీకాంత్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గుడివాడ పట్టణ దేవస్థానముల చైర్మన్లు మరియు సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు గాను పోలీస్ శాఖ వారికి మరియు మున్సిపల్ శాఖ వారికి కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ లింగం శివరాం ప్రసాద్ మరియు ధర్మకర్తలు నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు, చందు శ్రీనివాసరావు, గోడపాటి సుజాత, విజయలక్ష్మి, పంతంగి హేమ, వేదాంతం













కృష్ణవేణి, జోగి సాంబశివరావు, పి.రాజేశ్వరరావు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసినారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2026 ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వసు.జగదీశ్వరి






**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 28,**

విశాఖపట్నం, మధురవాడలోని ఏసీఏ-వి డి సి ఏ-క్రికెట్ స్టేడియంలో ఈనెల 28, మార్చి 1వ తేదీల్లో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రీడా, సినీ ప్రముఖులు భారీగా హాజరయ్యారు. అభిమానుల కేరింతల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు.జగదీశ్వరి పోటీలను ప్రారంభించారు. క్రీడలు మరియు వినోదం కలయికగా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత ప్రోత్సహిస్తుందని ఆమె పేర్కొన్నారు. యువత క్రీడల వైపు ఆకర్షితులవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీని అభినందించి, పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 28 ద్వారక తిరుమల.**

ద్వారక తిరుమల విజయ రెసిడెన్సి లో నేలటూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలలు వేసి టైలర్లు ఘనంగా నివాళులర్పించారు

**.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...**

మానవ నాగరికతలో వస్త్రధారణకు ఉన్న ప్రాముఖ్యతను ఆ వస్త్రాలకు రూపకల్పన చేసే టైలర్ల కృషిని కొనియాడారు .కుట్టు మిషన్ కనుగొని లక్షలాది మందికి ఉపాధిని కల్పించిన విలియమ్స్ హౌవే సేవలను స్మరించుకున్నారు. 2019లో యూనియన్ స్థాపించారు .ఆ యూనియన్ మనుగడలో కారణంగా మళ్లీ కొత్త కమిటీ వేసుకోవడానికి తీర్మానం చేసుకున్నారు. పాత కమిటీ అధ్యక్షులు ఈ కార్యక్రమానికి రాకపోవడంతో మరో వారం రోజుల్లో ఆయనతో మాట్లాడి కొత్త కమిటీ వేస్తానన్నారు. హాజరైన టైలర్ సోదరి సోదరీమణులు చాలా సంతోషంగా అందరితో సరదాగా గడిపి కేక్ కటింగ్ చేసి టైలర్ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ద్వారకాతిరుమల పరిసర గ్రామ జెంట్స్ , లేడీస్ టైలర్స్ వారందరికీ ఆయన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన కూటమి నేతలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 28 ద్వారకాతిరుమల.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాలు మేరకు ద్వారకాతిరుమలలో శనివారం నిర్ణీత గడువు కంటే ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేశారు . మార్చి ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో, లబ్ధిదారుల సౌకర్యార్థం ముందుగానే ఈ పంపిణీ చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ సేవల పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ద్వారకాతిరుమల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ద్వారకాతిరుమల మండల టిడిపి ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు, గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, బీజేపీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, దొరసానిపాడు టిడిపి నాయకులు లక్కాబత్తుల రాజేష్ , సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో మరో యువకుడు దారుణ హత్య

**హత్య జరిగిన నెలరోజుల తర్వాత వెలుగులోకి.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 ఫిబ్రవరి :-**

నిందితున్నే అదుపులోకి తీసుకున్న పోలీసులు తమదైన స్టైల్ లో విచారణ చేపట్టడంతో హత్య కేసును చేదించిన పోలీసులు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి సూచనల మేరకు సీఐ కళా వెంకటరమణ, సిబ్బంది తమదైన స్టైల్లో లోతుగా దర్యాప్తు చేపట్టి హత్య కేసును శనివారం ఛేదించారు.

కుళ్ళిపోయిన మృతదేహానికి వైద్యుల సాయంతో స్పాట్ పీఎం నిర్వహించారు.

# విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలి : వాణి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

బాపులపాడు మండలం వీరవల్లి వాణీ విద్యానికేతన్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా నోబుల్ అవార్డు గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్ నందిగం రవికుమార్ ఉపాధ్యాయలు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ ను ప్రదర్శించారు. విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన వినూత్నమైన సైన్స్ నమూనాలను స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ సందర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు రామన్ ఎఫెక్ట్ కనుగొని ఉన్నత స్థాయి ఖ్యాతి పొందిన సర్ సీవీ రామన్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఫిబ్రవరి 28/ జనసముద్రం న్యూస్**

సీతానగరం మండలంలోని ప్రభాకర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి కె. స్వామి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తృత్వ పోటీల నందు వై. నాగమహేష్ (8వ తరగతి), వై. చంద్రకళ ప్రసన్న (9వ తరగతి), సైన్స్ ప్రాజెక్టు నందు సి.హెచ్. నవీన్ కుమార్, జి. తేజస్విని శివదుర్గ (9వ తరగతి), జి. కనకమహాలక్ష్మి, పి. హదస్సా (7వ తరగతి),డ్రాయింగ్ నందు కె. యవనిక, ఎస్. తేజస్విని (9వ తరగతి), యు. ప్రణవి (8వ తరగతి) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీటితో పాటు పాఠశాలలో క్విజ్, ముగ్గుల పోటీలు మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శనలను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## దేవరాంపాడు నేతి మత్స్య అవతార శ్రీవేంకటేశ్వర స్వామిఆలయ తిరునాల్లలో. ఆయుష్ మేగవైద్యశిబిరంబి డాక్టర్ ఆర్ శ్రీనివాస్.



**(రాజుపాలెం,)(జనసముద్రం) (నాయక్) మండలం,:**
దేవరంపాడు శ్వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆరోగ్యమేల మేగ ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఎం శేఖర్ రాజు ఆర్ డి డి ఆదేశానుసారం క్యాంపు నిర్వహించబదినది డాక్టర్లు ఆర్ శ్రీనివాస్, స్వర్ణలత. రాజ్యలక్ష్మి. పద్మావతి వైద్యాధికారి గార్ల ఆధ్వర్యములో దేవస్థానానికి వచ్చినటువంటి భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడే దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు ఆయుష్ మందులను సుమారుగా 729 మంది ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్త చాప ము మధుమేహం వ్యాధులను జీవనశైలి మార్పులతో ఆహారంలో పీచు పదార్థాలు చిరుధాన్యాలు మరియు ఔషధ మొక్కలతో ప్రదర్శించి వాటి ద్వారా కరపత్రాల ద్వారా ఎంపీడీవో శ్రీనివాసులు పట్టణ సీఐ మరి పోలీసు అధికారులు ద్వారా పోస్టరు ఆయుష్ జీవనశైలి విడుదల చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురేష్ ఈ ఓ , దేవాలయం చైర్మన్ వెంకటేశ్వర్ ఎంపీడీవో శ్రీనివాస్ గ పోలీస్ అధికారులు జెడ్ పి టి సి, ఏం పి టి సి, ఎం పి పి ,ఈ ఓ పాల్గొన్నారు. డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్. రాజ్యలక్ష్మి డాక్టర్ పద్మావతి మరియు సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరామయ్య , , యోగ టీచర్ల వెంకటరమణ రమేష్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 28 ద్వారకాతిరుమల.**
ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి లో శనివారం నిర్ణీత గడువు కంటే ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఘనత ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానిదేనని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కొనియాడారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందజేశారు .

మార్చి ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో, లబ్ధిదారుల సౌకర్యార్థం ముందుగానే ఈ పంపిణీ చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ సేవల పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణి

### – బిక్కవోలు మండలంలో 10,330 మందికి రూ.4.41 కోట్లకు పైగా పంపిణి.



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:28**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణి కార్యక్రమం ఒకరోజు ముందుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిక్కవోలు మండలానికి చెందిన 10,330 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.4,41,92,500 మొత్తాన్ని పంపిణి చేయనున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.
మండలంలోని కొంకుదురు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అలాగే బిక్కవోలు మండలానికి నూతనంగా మంజూరైన 12 వితంతు పెన్షన్లను సంబంధిత లబ్ధిదారులకు పంపిణి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల అధికారులు, కొంకుదురు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీనియర్ సహాయకులు శివ గోపాల్ పదవీ విరమణ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఫిబ్రవరి 28/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు చింతా శివ గోపాల్ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న పాల్గొని, శివ గోపాల్ దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శివ గోపాల్ మండల పరిషత్‌కు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## వికలాంగుల కుటుంబానికి ప్రత్యక్ష దైవ స్వరూపంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి



**రేణిగుంట ఫిబ్రవరి 8**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంపాడు బీ.సీ .కాలనీ వాస్తవ్యులు 30 సంవత్సరాల గా దుర్భర జీవితం అనుభవిస్తున్న వికలాంగుల కుటుంబం కుటుంబంలోని ఐదుగురు అవిటి వారు కావడం ఆ కుటుంబం దుర్భర జీవితం అనుభవిస్తుంది కుటుంబ యజమాని పరుశురాం 52 సంవత్సరాలు క్యాన్సర్ వ్యాధి బాధితుడు ఎలాంటి ప్రభుత్వ సహాయం కు నోచుకోని కుటుంబ యజమాని పరశురాం వారి సతీమణి భార్య మునెమ్మ 48 సంవత్సరాల వయసు ఆమె వయస్సు వణుకు వ్యాధి సోకడం ఆ కుటుంబానికి ఎన్నో రకాల జీవన ఇబ్బందులు ఎదురవుతున్నాయి పెద్ద కుమారుడు రవి 28 సంవత్సరాల వయసు శారీరక వికలాంగులు ఎలాంటి ప్రభుత్వ పెన్షన్ కు నోచుకోని దుర్భర జీవితం గడుపుతున్నాడు రెండవ కుమారుడు వీరభద్రుడు25 సంవత్సరాలు వయసు మానసిక దివ్యాంగులుడు ఎలాంటి ప్రభుత్వ పెన్షన్ అందని దివ్యాంగులుడు మూడవ సంతానం కుమార్తె రాజేశ్వరి 22 సంవత్సరాల మానసిక వికలాంగురాలు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు ఒక కుమార్తె మానసిక దివ్యాంగులు కావడం ఆ కుటుంబాన్ని పేదరికం వేధిస్తుంది సమాచారము అందుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు ఏపీ పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్య స్వామి ఆ కుటుంబానికి ప్రత్యక్ష దైవ స్వరూపంగా ప్రాంతం చూడకుండా కులం చూడకుండా వర్ణం వర్గం బే దం చూడకుండా ప్రభుత్వ సహాయం అందని ఆ కుటుంబానికి తొందరగా ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందే విధంగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు చూడాలని ఆ కుటుంబానికి జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి స్వయంగా నగదు రూపంలోనూ మరియు ఆ కుటుంబానికి బియ్యం బస్తాలు మరియు నిత్యవసర సరుకులు, కూరగాయలు అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహిళా శక్తి ఆర్గనైజేషన్ అధినేత మరియు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం గౌరవ అధ్యక్షులు అరుణ రెడ్డి ,లతా రియాలిటీ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు మధులత పాల్గొని పత్రికారంగానికి ప్రత్యేకంగా ఒక ప్రకటనలో లతా రియాలిటీ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు మధులత తెలిపారు.

## మహారాష్ట్ర ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులు గన్నవరంలో పర్యటన





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్, ఫిబ్రవరి 28**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు అవుతున్న వినూత్న రెవెన్యూ పాలన, రీ-సర్వే , భూ రికార్డుల ఆధునీకరణ విధానాలను పరిశీలించేందుకు మహారాష్ట్రకు చెందిన ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారుల బృందం శనివారం గన్నవరం మండలంలో పర్యటించింది. కృష్ణా జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ డి.కె. బాలాజీ ఆదేశాల మేరకు ఈ పర్యటన జరిగింది.మహారాష్ట్ర బృందం గన్నవరం తహసీల్దార్ కార్యాలయం, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వెంకట నరసింహపురం గ్రామ సచివాలయాలను సందర్శించి కింది అంశాలపై అవగాహన కల్పించాయి
భూ సర్వే , రీ-సర్వే అత్యాధునిక సాంకేతికతతో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియ, సరిహద్దుల నిర్ధారణ.డిజిటలైజేషన్, భూ రికార్డుల నిర్వహణ , పారదర్శకమైన ఆన్‌లైన్ సేవలు,మ్యూటేషన్లు, ఆటో-మ్యూటేషన్ ప్రక్రియ, రిజిస్ట్రేషన్ శాఖతో సమన్వయం.స్వర్ణ గ్రామ/వార్డు సేవలు,
సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న వేగవంతమైన సేవలు.బృందం సభ్యులు వెంకట నరసింహపురం (రీ-సర్వే పూర్తయిన గ్రామం), గన్నవరం (రీ-సర్వే కొనసాగుతున్న గ్రామం) లలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో భూముల కొలతలు, రైతుల అభ్యంతరాల పరిష్కారం, నోటీసుల జారీ , గ్రామ సభల నిర్వహణ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.
మహారాష్ట్ర బృందం ఐఏఎస్ జితేంద్ర పాపాల్కర్ , ఐఏఎస్ రాహుల్ కర్డిల్, అదనపు కలెక్టర్ పాండురంగ్ భోర్గాంకర్, తాహసిల్దార్ అరుణ్ పేడే, భూ రికార్డుల అధికారి వీర్ , డిప్యూటీఐ జి విజయ్ భలే రావు. స్థానిక అధికారులు ఈ పర్యటనలో గుడివాడ ఆర్డీఓ జి. బాల సుబ్రమణ్యం, జిల్లా సర్వే అధికారి పి. లక్ష్మణ రావు, జిల్లా రిజిస్ట్రార్ గోపాల కృష్ణ మూర్తి, గన్నవరం తహసీల్దార్ కె.వి. శివయ్య, సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న రీ-సర్వే , భూ రికార్డుల ఆధునీకరణ విధానాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని మహారాష్ట్ర అధికారుల బృందం ఈ సందర్భంగా కొనియాడారు కానీ గన్నవరం తహసిల్దార్ శివయ్య తెలిపారు.

## బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం





**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**
జ్ఞానమే శక్తి శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం ఖాజీపేట మండలంలోని బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ కనుగొన్న రామన్ ప్రభావం స్మారకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఈ సందర్భంగా విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు తరగతుల వారీగా సైన్స్‌కు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను సిద్ధం చేసి ప్రదర్శించారు.
విద్యార్థులసృజనాత్మకత,శాస్త్రీయఆలోచనలనుప్రతిబింబించేలా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల అధినేత కడప జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్ఞానమే శక్తి శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం" అని పేర్కొన్నారు. జ్ఞానం, అవగాహన ద్వారా వ్యక్తులు సమాజం శాస్త్రసాంకేతిక రంగంలో సాధికారత సాధించగలరని తెలిపారు. సైన్స్ మానవాళికి ఒక అమూల్యమైన బహుమతి అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తును అంచనా వేసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో శాస్త్ర విజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మానవ జీవితానికి మరియు శాస్త్రానికి అవినాభావ సంబంధం ఉందని ఆయన స్పష్టం చేశారు.
అలాగే సైన్స్ ప్రాజెక్టుల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను
కరస్పాండెంట్ సుబ్బారెడ్డి సార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యుత్ మోటారు కేబుల్ వైరు దొంగలను పట్టేదెవరు

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు
- పామూరు రామసుబ్బారెడ్డి, చల్లా నారాయణరెడ్డి, చల్లా సుధాకర్ రెడ్డి, చల్లా వెంకట్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి , పామూరు వెంకట నర్సారెడ్డి, పామూరు చంద్రారెడ్డి, చిన్న చంగల్ రెడ్డి



**రైల్వే కోడూరు ,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ వ్యవసాయ రైతుల ఆవేదన పట్టించుకోని సంబంధిత అధికారులు
గత ఆరు నెలలుగా వరుస విద్యుత్ మోటర్ కేబుల్ వైరు చోరీలు కొనసాగుతూ ఉన్నాయి ప్రతి మూడు రోజులకు ఒకసారి ప్రతి వారానికి ఒకసారి చోరీలు కొనసాగుతున్నాయి అరికట్టే వారు లేరు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ దొంగతనాలను అరికట్టే వారు కనుమరుగయ్యారా వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది పంటలను విద్యుత్ మోటార్ వైరు లేకుండా పండించే ఉపాయం అన్న తెలపాలని రైతులు గ్రామంలో ఒకచోటగా చేరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ మోటార్ వైర్ కేబుల్ వైర్ దొంగతనాలకు సోలార్ దొంగతనాలకు చెక్ పెట్టకపోతే రైతుల పరిస్థితి ఏమిటి అంటున్న వ్యవసాయ రైతులు

## చిన్నారులే గురువులుగా మెరిసిన నారాయణ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:28**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో చిన్నారి విద్యార్థుల్లో ఉన్న బోధన నైపుణ్యాన్ని వెలికితీయాలనే లక్ష్యంతో నారాయణ పాఠశాలలో "నారాయణ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్" ఘనంగా నిర్వహించారు. ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వి. నిర్మలాచారి, డాక్టర్ వి. వాణి హాజరై ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులు ఆరు సబ్జెక్టుల అంశాలను అవలీలగా వివరిస్తూ, చార్టులు ప్రదర్శిస్తూ తమ తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించారు. పిల్లల ఆత్మవిశ్వాసం, విషయ పరిజ్ఞానం చూసిన తల్లిదండ్రులు ఆనందంతో పులకించిపోయారు.
ప్రిన్సిపాల్ నందకుమార్ విద్యార్థుల ప్రతిభను అభినందించగా, ఆర్ అండ్ హెడ్ మోహిని పిల్లల ప్రదర్శనపై ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మాధురి, హరిత, ఆర్ఎస్‌టి రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.
విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధించిన ఈ కాన్ఫరెన్స్ అందరికీ కొత్త అనుభూతిని కలిగించింది.

## ఏడు దేశాల సమయాన్ని ఒకే గడియారంలో చూపించిన ఎనిమిదో తరగతి విద్యార్థి


### - సైన్స్ దినోత్సవంలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న నల్లమిల్లి సాయిరాం రెడ్డి



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి,ఫిబ్రవరి 28:**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో విజ్ఞానానికి వయసుతో సంబంధం లేదని మరోసారి నిరూపించాడు ఎనిమిదో తరగతి విద్యార్థి నల్లమిల్లి సాయిరాం రెడ్డి. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన నల్లమిల్లి గణపతి రెడ్డి, సంతోషి దంపతుల చిన్న కుమారుడు సాయిరాం రెడ్డి తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందాడు.
అనపర్తి లో గల శ్రీ రామారెడ్డి ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న సాయిరాం రెడ్డి సైన్స్ దినోత్సవం సందర్భంగా వినూత్న ఆవిష్కరణతో అందరినీ ఆకట్టుకున్నాడు. భారతదేశంతో పాటు మరో ఆరు దేశాల సమయాలను కలిపి మొత్తం ఏడు దేశాల టైమ్‌ను ఒకే గడియారంలో చూపించే ప్రత్యేక నమూనాను రూపొందించాడు.భిన్నకాలమండలాల సమయాలను సమన్వయం చేస్తూ రూపొందించిన ఈ గడియారం విద్యార్థి సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచింది.
భారతదేశంలో ఈ తరహా గడియారాన్ని తయారు చేసిన రెండో వ్యక్తిగా గుర్తింపు పొందడం విశేషం. సైన్స్ దినోత్సవ వేడుకల్లో ఈ ప్రాజెక్ట్‌కు విశేష ప్రశంసలు లభించాయి. న్యాయనిర్ణేతలు సాయిరాం రెడ్డికి ప్రథమ బహుమతిని ప్రకటించారు.
తన ఆలోచనాశక్తి, పరిశోధనా తత్వంతో ముందుకు సాగుతున్న సాయిరాం రెడ్డి భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదగాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపాడు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు అతనికి అభినందనలు తెలియజేశారు.

## ఎల్కతుర్తి లోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి పుష్కూరి కార్తీక్ రావు





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 28 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న సి.వి.రామన్ తన విప్లవాత్మక ఆవిష్కరణ అయిన రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి పరిచయం చేసిన రోజు సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, వినూత్న ప్రయోగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి వినియోగం, నీటి సంరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించినప్రాజెక్టులుసందర్శకులనుఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథంపెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల చిన్నచిన్న ప్రయోగాలే రేపటి మహత్తర ఆవిష్కరణలకు నాంది అవుతాయని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయులు సి.వి రామన్ జీవిత విశేషాలు, ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. శాస్త్ర విజ్ఞానం సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, హెడ్ మాస్టర్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి,ఉపాధ్యాయులు ఆశ బేగం, సురేష్, రమేష్, కృష్ణ, సరిత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా సైన్స్ డే వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 28: జనసముద్రంన్యూస్ ప్రతినిధి.**

చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం, సృజనాత్మకత పెంపొందించుకోవాలని, కొత్త ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. శాస్త్ర విజ్ఞానం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి చిన్న అంశంలోనూ శాస్త్రం దాగి ఉన్నదని, విద్యార్థులు దానిని అర్థం చేసుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు.

ఈకార్యక్రమంలోభాగంగావిద్యార్థులురూపొందించిన వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.

విద్యార్థులప్రతిభ అందరినీఆకట్టుకుంది.గ్రామంలోని పలుపాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై ప్రదర్శనలను వీక్షించి విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాల

### మార్చి 1 నుంచి 10 వరకు వైభవంగా నిర్వహణ



**చింతపల్లి, ఫిబ్రవరి 26: జనసముద్రంన్యూస్ ప్రతినిధి**

చింతపల్లిమండల పరిధిలోని తీదేడు (వెంకటంపేట) గ్రామంలో ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక (ప్రాథమిక) బ్రహ్మోత్సవాలు మార్చి 1 నుండి 10 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించి ఉత్సవాల వివరాలను వెల్లడించారు.మార్చి 1వ తేదీ ఉదయం గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ప్రత్యేక అభిషేకాలు, ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మార్చి 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనుండగా, సాయంత్రం భక్తులకు మహా ప్రసాద వితరణ ఉంటుంది.మార్చి 5వ తేదీ సాయంత్రం 7 గంటలకు స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. అనంతరం మహా ప్రసాద వితరణ ఉంటుంది. మార్చి 9వ తేదీన ప్రత్యేక అభిషేకాలు, సత్సంగాలు, గండదీపాలు,అన్నదానంకార్యక్రమాలు నిర్వహించనున్నారు.మార్చి 10వ తేదీ ఉదయం 6 గంటలకు రథోత్సవం (తేరు) నిర్వహించనుండగా, ఉదయం 11 గంటలకు ఉత్సవ విగ్రహాలతో రంగుల పండుగ (హోళీ) ఘనంగా జరగనుంది. సాయంత్రం 4.30 గంటలకు పెద్ద హారతితో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఈ ఉత్సవాల నిర్వహణలో గ్రామ పెద్దలు, భక్తులు, దాతలు, యువకులు విశేషంగా సహకరిస్తున్నారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వాహన పార్కింగ్ తదితర సౌకర్యాలుకల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## కన్నుల పండుగగా స్వపరిపాలన దినోత్సవం




**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28: డిండి :**

నల్గొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.

విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా మరియు ప్రజాప్రతినిధులుగా మారి పాఠశాలలో పరిపాలనపగ్గాలు చేపట్టారు.భవిష్యత్తులో డాక్టర్లుగా, కలెక్టర్లుగా,సైంటిస్టులుగా,మరియుఉపాధ్యాయులుగా అవుతామని విద్యార్థులు తమ ఇష్టాలను వెలిబుచ్చారు.

వివిధసబ్జెక్టులనుఉత్తమంగా బోధించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయమరియుకన్సోలేషన్ బహుమతులను అందజేశారు.

విద్యార్థులు తమకు ఇచ్చిన సబ్జెక్టులను చాలా చక్కగా బోధించారని పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా 52 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 1**

కూకట్పల్లి మండలం పరిధిలో కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు 52,06,032/- యాభై రెండు లక్షల ఆరు వేల ముప్పై రెండు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 52 మంది లబ్ధిదారులకు 52,06,032/- యాభై రెండు లక్షల ఆరు వేల ముప్పై రెండు రూపాయల ఆర్థిక సహాయాన్ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గార్లు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కుల రూపేణా అందచేసిన పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ

## అదృశ్యమైన బాలుడు చెరువులో శివమై పేలిన ఘటన.





**మెదక్ జిల్లా ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం**
**ఫిబ్రవరి 28 (జన సముద్రం న్యూస్ ) :-**

అదృశ్యమైన బాలుడు సంద్రు కుంట చెరువులో శవమై తేలిన ఘటన. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సారా వెంకటేశం కు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు సారా తనీష్ (4) తేదీ 27.02.2026 రోజున మధ్యాహ్నం ఇంట్లో నుండి ఆటలు ఆడుకోవడానికి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని అన్నారు. తనీష్ గురించి తన కుటుంబ సభ్యులు గ్రామంలో అంతట వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియలేదని తెలిపారు. శనివారం ఉదయం గ్రామ సమీపంలోనిసంద్రుకుంట చెరువునీటిలో పడిపోయి పైకి తేలి ఉన్నాడని తెలిపారు. మృతుని తండ్రిసారా వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నామనికొల్చారంఎస్సైమహమ్మద్ మోహినొద్దీన్ తెలిపారు.

## సివోఈ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**

సిఓఈ అలుగునూర్ గురుకుల ప్రతిభ కళాశాలలో శనివారం రోజున సైన్స్ డే ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థినిలు సైన్స్ కు సంబంధించి వివిధ రకాల ప్రజెంటేషన్ తయారుచేసి చూపించారు. జరిగినటువంటి సైన్స్ డే ప్రోగ్రాంలో విద్యార్థినిలు చేసినటువంటి సైన్స్ ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

విద్యార్థినులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి యొక్క ప్రతిభను చూసినటువంటి జోనల్ అధికారి ప్రత్యూష గారు విద్యార్తినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి మరియు ఉపాధ్యాయ బృందం కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## పలిశెట్టి. కోటేశ్వరరావు మనవడు చైతన్య (అడ్వకేట్) సహకారంతో మహా అన్నదాన భోజనాల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 28:**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో గత 20 నెలల నుంచి అన్నప్రసాద భోజనాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈరోజు దాతలగా పలిశెట్టి కోటేశ్వరరావు (మునుసూబు) మనవడు పలిశెట్టి చైతన్య అడ్వకేట్ హైకోర్టు అమరావతి వారు 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ కి సహకరించారు. పేదలకు ఆకలి తీరుస్తున్న శ్రీ వాసవి సేవ ట్రస్టుకు దాతలుగా ముందుకొచ్చి సహకారాలు అందించాలని ఫౌండర్ భవిరిశెట్టి రామారావు కోరారు, నారాయణ సేవ కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు పల్లా పద్మ, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, గుండా మహేశ్వరి, బొగ్గరపు పార్వతి, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, భాను తేజ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జరిగిన టైలర్స్ డే వేడుకలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 28:**

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు గ్రామం లో అంతర్జాతీయ టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. మాచర్ల నియోజకవర్గంలో సీనియర్ టైలర్ అయినటువంటి మరియు టైలరింగ్ వృత్తి లో 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న, టైలర్ అంటే గోపయ్య, గోపయ్య అంటే టైలర్ అనే విధంగా పేరు పొందిన మాడెబోయిన గోపయ్య వరలక్ష్మి దంపతులను సంఘ పెద్దలకు ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో గోపయ్య మాట్లాడుతూ.. అందరికి టైలర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. రెడీమేడ్ బట్టలు మార్కెట్ లోకి రాకముందు టైలర్లకు చేతినిండా పని ఉండేదని ఇప్పుడు పరిస్థితి కొంత తగ్గిందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని టైలర్స్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నా మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 28**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు మైనంపల్లి హనుమంతరావు తరచుగా నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటరు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొంనరు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి కళ్యాణ మహోత్సవాలు భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు మల్కాజిగిరి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు

## బిజీ బ్రేన్ స్కూల్ ద బెస్ట్ స్కూల్ అని పేరెంట్స్ కొనియాడారు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 1**

ఆల్విన్ కాలనీలో ద బెస్ట్ స్కూల్ అంటే బిజీ బ్రేన్స్ స్కూల్లో అభ్యాసకుల కన్వాస్ అనే కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారి పిల్లల ప్రతిభాపాటవాలను గుర్తించారు.

ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ బిజీ బ్రేన్ స్కూల్ అన్నిటి కంటే భిన్నమైన స్కూల్ అని, వారు పిల్లలకు నేర్పించే పద్ధతులు చాలా సృజనాత్మకంగా ఉన్నాయని, వారి పిల్లలు అన్ని ఆక్టివిటీస్ చేసి చూపిస్తూ ఉంటే ఆశ్చర్య చకితులము అయ్యాము అని వివరించారు.

మా పిల్లలకు ఉపాధ్యాయులు నేర్పించే విధానం తమకు బాగా నచ్చిందని , ఇలా నేర్పిస్తేనే పిల్లల్లో సృజనాత్మకత పెరిగి చదువు మీద శ్రద్ధ పెరుగుతుందని చెప్తూ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు మనం చెప్పే లెవల్ అర్థం కానప్పుడు వాళ్ళ లెవెల్ కి వెళ్లి మనం బోధించాలి . అప్పుడే వాళ్లలోని చురుకుతనం, తెలివితేటలు బయటపడతాయి. మేము పిల్లలకు ఏ విధంగా అర్థమయ్యే రీతిలో యాక్టివిటీ బేస్ లో నేర్పిస్తాము అనేది తల్లిదండ్రులకు తెలియజేయాలనే ఉద్దేశంతో అభ్యాసకుల కన్వాస్ నిర్వహించామని తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 28:**

గుర్తుతెలియని వాహనం ఢీకొని, ఒకరు మృతి చెందినట్లు జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ మాట్లాడుతూ, బండి శ్రీనివాస్, నివాసం (పాత మంచిర్యాల), మేషన్ వర్కర్ గా పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని, 27 తారీఖున సాయంత్రం 7:30 నిమిషాలకు ఇందారం నుండి మంచిర్యాలకు వెళ్తుండగా, టేకుమట్ల ఎక్స్ రోడ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోవడంతో, తీవ్ర గాయాలు కాగా, అతనిని ప్రథమ చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల మెడి లైఫ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోవడం జరిగిందని, మృతుని బావమరిది సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram